
## తీన్మార్ మల్లన్నకు బిగ్ షాక్



- కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్
- పార్టీ వ్యతిరేక కార్యకలపాలతో నిర్ణయం

02

## అవసరమైతే రాజీనామా చేస్తా..



- కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- మంత్రిపదవిలో అవకాశం ఇవ్వాల్సిందే
- రాష్ట్ర జనాభాలో సగం మంది ఇక్కడే ఉన్నారు

03

## హర్ష్ దూబే కొత్త చరిత్ర



- ఒక సీజన్‌లో అత్యధిక వికెట్లతో రికార్డు
- కేరళతో విదర్భ రంజీ ఫైనల్ పోరు

08

Follow: @ANNTELUGU

02-03-2025

ANN తెలుగు

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 90 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



కంది రామచంద్రారెడ్డి

వీకెండ్ అనాలసిస్


## ఆచరణే కాంగ్రెస్ సమస్య

తెలంగాణ కాంగ్రెస్ లోపాలు, తప్పులపై స్వీయసమీక్ష చేసుకుని నిజాయితీగా వాటిని అంగీకరిస్తోంది. ఏడాదికాలం తర్వాత ఇది స్పష్టంగా కనిపిస్తున్నా మార్పే. అయితే కాంగ్రెస్ కు సమస్య తెలిసినా, పరిష్కారం కూడా తెలిసినా.. దాని ఆచరణలోనే అంతులేని జాప్యం కనబడుతోంది. కాంగ్రెస్ సమస్యలకు మూలకారణం ఆచరణలో అడ్డంకులు, నిర్లక్ష్యమే. అయితే పార్టీ ఇన్ ఛార్జిగా రాహుల్ గాంధీ మీనాక్షి నటరాజన్ ను పంపడంతో ఇక కాంగ్రెస్ సెట్ రైట్ అవుతుందన్న అభిప్రాయం వినబడుతోంది. కార్పోరేషన్ పదవులు, మార్కెట్ పదవులు పొందిన వారు సైలెంట్ అయిపోయారని, పనిచేయకుంటే వారికి రెన్యువల్ ఉండదని సీఎం రేవంత్ కుండబద్దలు కొట్టడంతో ఇకనైనా పని జరుగుతుందేమో చూడాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై వరుసగా విరుచుకుపడుతుండడంతో గతంలో కేసీఆర్ పొలిటికల్ మోడల్ నే సీఎం కూడా ఎన్నుకున్నట్లు కనబడుతోంది.

- తాజా రాజకీయ పరిణామాలపై ఏఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్

ఎడిటోరియల్ పేజీ 4లో ▸

# సౌత్.. సైరన్




## తెలంగాణలో మూడు సీట్లే

### 17 నుండి 20కి పెరగనున్న ఎంపీ స్థానాలు

### తమిళనాడులో పెరిగేది రెండే

### కేరళలో ఒకటి కోత.. ఏపీలోనూ మూడే ప్లస్

### డీ లిమిటేషన్ జరిగితే సీన్ ఇదే.. తీవ్రంగా వ్యతిరేకిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు

### ప్రత్యేక దేశ ఉద్యమం జరుగుతుందంటూ హెచ్చరిక


**హైదరాబాద్, మహా:** డీలిమిటేషన్ పై కేంద్రప్రభుత్వం కదుపుతున్న పావులు.. దక్షిణాది రాష్ట్రాల్లో సెగలు పుట్టిస్తున్నాయి. జనాభాప్రాతిపదికన నియోజకవర్గాల సంఖ్య పెంచితే పద్దతిగా ప్రగతి బాట పట్టిన సౌత్ సీట్ల విషయంలో దారుణంగా నష్టపోనుంది. సౌత్ లో కేరళలో ఉన్న సీట్లలోనే ఒకటి కోత పడనుండగా, తెలంగాణలో మూడు, ఏపీలో మూడు , తమిళనాడులో 2 సీట్లు పెరగనున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు ఉండగా, ఇవి 20కి పెరగనున్నాయి. కేంద్రం వివక్ష మానకుంటే సౌత్ రాష్ట్రాలు తీవ్ర ఆందోళనకు దిగక తప్పదని హెచ్చరిస్తున్నాయి. సౌత్ తో సంబంధం లేకుండానే ప్రభుత్వాలు ఏర్పడే పరిస్థితి ఉంటే, రాజకీయ ప్రాతినిధ్యం కూడా తగ్గిపోనుంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన చేయా లన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తున్నది. అయితే కేంద్రం అందుకు అనుసరించబోతున్న విధానంపై దక్షిణాది

మిగతా 2లో ▸

### సీట్లు తగ్గుతాయి

వన్ నేషన్.. వన్ ఎలక్షన్.. డీ లిమిటేషన్.. ఇదే ప్రధాని మోదీ ఎజెండా. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. అదనంగా నియోజకవర్గాలు రాకపోగా ప్రస్తుతం ఉన్న సీట్లను కూడా కోల్పోతాం.

- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి





## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో 8 మంది మృతి

### మట్టి దిబ్బకింద నలుగురు

### టన్నెల్ బోర్ కింద మరో నలుగురు

**నాగర్ కర్నూల్, మహా:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరుగుతున్న సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లోనే లభించే అవకాశం ఉన్నట్లుగా వెల్లడించారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. టన్నెల్‌లో మనుషులు ఉన్నట్లు ఆనవాళ్లు కన్పించిన ప్రదేశంలో తవ్వకాలు జరుగుతున్నట్లు మంత్రి జూపల్లి వివరించారు.

#### మట్టిదిబ్బ కింద ఆనవాళ్లు

58 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి వ్యక్తుల ఆనవాళ్లు ఉన్నట్లు స్కానింగ్‌లో కన్పించాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మరో నలుగురు సిబ్బంది టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోందని ఆయన వివరించారు.

మిగతా 2లో ▸

## థియేటర్లలోకి పిల్లలకు ప్రవేశం

ఆంక్షలను సవరించిన హైకోర్టు

గత ఉత్తర్వులపై అభ్యంతరం తెలిపిన మల్టీప్లెక్స్ థియేటర్ యాజమాన్యాలు

వివరాలు 2లో ▸

# టెన్త్ పిల్లలకు ఎందుకీ లంచ్ పరీక్ష

రంజాన్ కోసం ఇష్టమొచ్చినట్లుగా పరీక్ష టైం టేబుల్ మారుస్తారా?

ఒక వర్గం కోసం మరో వర్గం వారిని ఇబ్బందికి గురిచేయడమేంది?


ఇదేనా కాంగ్రెస్ మార్క్ సమానత్వం? ..తక్షణమే టెన్త్ పరీక్షల టైం టేబుల్ మార్చండి

కేంద్ర మంత్రి బండి సంజయ్



**మహా :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 6 నుండి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుండి 3.15 గంటలకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులుసహా ప్రతి ఒక్కరూ లంచ్ చేసే సమయమని, ఈ సమయంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తరువాత విధుల నుండి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చారని, పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయన్నారు.

మిగతా 2లో ▸



## మహిళా దినోత్సవం రోజు మరిన్ని పథకాలు

- పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తులు
- ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క సమీక్ష
- దేశంలో అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలని ఆదేశాలు

మిగతా 2లో ▸

# అక్రమ ఖనిజ తవ్వకాలపై ఉక్కుపాదం

### ప్రభుత్వ పనులకు టీజీ ఎండీసీ నుంచే ఇసుక సరఫరా

### మైనర్ మినరల్స్ బ్లాక్‌ల వేలానికి టెండర్లు పిలవాలి.. గనుల శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**మహా :** ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. గనుల శాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్షించారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

మిగతా 2లో ▸



## కాంగ్రెస్ ఆషావహుల్లో పదవులపై మొదలైన హడావిడి

- ఎమ్మెల్యేలు, మంత్రుల వద్దకు క్యూ కడుతున్న ద్వితీయ శ్రేణి నేతలు
- పార్టీ కోసం పని చేసిన వైనాన్ని గుర్తు చేస్తున్న పలువురు
- 10 ఏళ్ళ బీఆర్ఎస్ పాలనలో పోరాటాల పునశ్చరణ
- మార్కెట్ కమిటీలు, వక్ఫ్ కమిటీలు, అర్బన్ పాలక మండళ్ళలో చోటు కోసం ప్రయత్నాలు
- గ్రంథాలయ సంస్థలు, దేవాలయ కమిటీల పోస్టుల కోసం దరఖాస్తులు

03



## ఇప్పటి వరకు విమానం ఎక్కలేదా..

జస్ట్ రూ. 1385కే ఫ్లైట్ టికెట్..

ఈ బంపర్ ఆఫర్ మిస్సవ్వకండి..

07

# సౌత్ సైరన్...

(మొదటిపేజీ తరువాయి)
రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్నది.

**తెలంగాణలో 20 ఎంపీలు**

ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాలవి కేవలం 129 సీట్లే. అంటే మొత్తం స్థానాల్లో సౌత్ వాటా కేవలం 24 శాతమే! 19 లక్షల జనాభాకు ఒక సీటు చొప్పున డీలిమిటేషన్‌జరిగితే ప్రస్తుతం ఉన్న మొత్తం లోక్‌సభ స్థానాలు 753కి పెరుగుతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాల సీట్లు 144కి చేరుతాయి. మొత్తంగా సౌత్‌వాటా 19 శాతానికి పడిపోతుంది. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలను ఇదే అంశం తీవ్రంగా కలవరపెడుతోంది. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్‌చేస్తే తెలంగాణ, ఏపీలో మూడు చొప్పున సీట్లే పెరగనున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో 17 లోక్‌సభ సీట్లుండగా 20కి, ఏపీలో 25 ఉండగా 28కి పెరుగుతాయి. కేరళ పరిస్థితి అయితే దారుణమనే చెప్పాలి. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో 20 సీట్లుండగా ఒక స్థానానికి కోత పడి 19కి తగ్గుతాయి. తమిళనాడులో 39 సీట్లుండగా రెండు పెరిగి 41కి చేరుకుంటాయి. కర్నాటకలో 28 స్థానాలుండగా, 36కి పెరుగుతాయి. దక్షిణాదిలో అంతో ఇంతో లాభపడేదంటే కర్ణాటకేనన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఏ రకంగా చూసినా దక్షిణాదిలో పెరిగే సీట్లు 15 మాత్రమే. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలైన యూపీ, బిహార్‌వంటివి భారీగా లాభపడనున్నాయి. ప్రస్తుతం యూపీలో 80 లోక్‌సభ స్థానాలు ఉండగా, అవి 128కి చేరుకుంటాయి. బీహార్‌లో 40 సీట్లు ఉండగా 70కి, మధ్యప్రదేశ్‌లో 29 నుంచి 47కి, మహారాష్ట్రలో 48 నుంచి 68కి, రాజస్థాన్‌లో 25 నుంచి 44కి లోక్‌సభ స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.



# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో 8 మంది మృతి

## మట్టి దిబ్బకింద నలుగురు

## టన్నెల్ బోర్ కింద మరో నలుగురు

(మొదటిపేజీ తరువాయి)
సహాయక చర్యల్లో మొత్తం 12 విభాగాలు పనిచేస్తున్నారని మంత్రి వివరించారు. పనులు వేగంగా జరగటం లేదని కొందరు విమర్శిస్తున్నారని, లోపల పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో వారికి తెలియట్లేదు జూపల్లి మండిపడ్డారు.

**టన్నెల్ లోపలికి వెళ్లి చూస్తే తెలుస్తుంది**

విమర్శించే వారు లోపలికి వెళ్లి చూస్తే పరిస్థితి అర్థమవుతుందని జూపల్లి తెలిపారు. కాళేశ్వరంలో 200 కిలోమీటర్ల సొరంగం తవ్వామని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు అన్నారన్న జూపల్లి మరి పదేళ్లలో ఎస్ఎల్‌బీసీలో 20 కిలోమీటర్ల టన్నెల్ ఎందుకు తవ్వలేదు? అని ప్రశ్నించారు. గత 10 ఏళ్లలోనే దీన్ని పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదేమో అని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

**అంబులెన్సులు సిద్ధం**

మరోవైపు సొరంగ మార్గంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రతి షిఫ్టులో 70మందికి పైగా సింగరేణి, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ , ర్యాట్ హోల్ మైనర్స్‌తో కూడిన బృందం లోపలికి వెళ్తోంది. జేసీబీలతో పూడికను ఎత్తిపోస్తున్నారు. కన్వేయర్ బెల్ట్‌ను పునరుద్ధరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని బయటకు తీస్తే ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్‌లు, వైద్యుల్ని అందుబాటులో ఉంచారు.

# బీజేపీని బ్లాక్‌మెయిల్ చేస్తే ప్రజా వ్యతిరేకత పోదు

బీజేపీని బ్లాక్‌మెయిల్ చేస్తే ప్రజా వ్యతిరేకత పోదు

కాంగ్రెస్ ను గెలిపించి మోసపోయామని ప్రజలు అనుకుంటున్నారు

తెలంగాణ రేవంత్ సొంత జాగీరా అని మండిపాటు

విలువలకు కట్టుబడి పని చేస్తే.. నేను వద్దన్నా మెట్రో సెకండ్ ఫేజ్ ఆగదు

మూసీ, మెట్రో 2 ఫేజ్ లకు ఎన్ని నిదులు రాష్ట్రం కేటాయించిందో చెప్పాలి

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**మహా :** తెలంగాణ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బాధ్యతారహితంగా, వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజెక్టుల మంజూరు, నిధుల కేటాయింపులో తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలని పేర్కొన్నారు. బీజేపీ గెలుపు కోసమో, రెచ్చగొట్టడం కోసమో రాజకీయాలు చేయదన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చేయాలనేదే తమ నినాదమన్నారు. జీహెచ్ఎంసీ కార్పొరేషన్ లో 150 డివిజన్లుంటే 50 శాతం బీసీలకు కేటాయించారని, అందులో 30 సీట్లలో నాన్ బీసీలు గెలుచుకొని లబ్ది పొందుతుంటే నోరు మూసుకొని కూర్చోవాలా అని ప్రశ్నించారు. జనాభా ప్రాతిపదికన హక్కులు రావాలని బీజేపీ పోరాడుతుందని, ఇది రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి నచ్చడం లేదన్నారు.

సీఎం౦ రేవంత్ రెడ్డి గడచిన వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా కిషన్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్ వ్యాఖ్యలపై స్పందిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా మాట్లాడిన కిషన్ రెడ్డి సీఎం అనుభవ రాహిత్యంతో మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై అనేక ప్రాజెక్టులపై ప్రజలకు తాను ఎప్పటికప్పుడు వివరిస్తూనే ఉన్నానని చెప్పారు. గత పదేళ్లుగా అనేక కేంద్ర పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామన్నారు. కొన్ని కేంద్ర ప్రభుత్వ పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించకపోవడం వల్ల అమలు చేయలేదన్నారు. పంటలబీమా, ఆయుష్మాన్ భవ ఉదాహరణలన్నారు.

**తప్పుడు ఆరోపణలపై ఎదురుదాడి**

14 నెలల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు, 320 సబ్ గ్యారంటీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత చోటు చేసుకుందన్నారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు తనపై ఎదురుదాడి, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, సీఎంపై అసంతృప్తి ఆయన మాట్లాడుతున్న విధానంలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. బీజేపీని, తనను బ్లాక్ మెయిల్ చేసి బెదిరించి, అబద్ధాలు మాట్లాడినంత మాత్రాన సీఎంపై ఉన్న వ్యతిరేకత పోదన్నారు. నేడు తెలంగాణ ప్రజలు ఆయన మాటలు వినే పరిస్థితి లేదన్నారు.

**దిగజారుడు ఆరోపణలు**

అనేక హామీలకు నమ్మి ఓటేస్తే ఏది అమలు చేయలేదని ఏ సామాజిక వర్గం సీఎం రేవంత్ రెడ్డి మాటలను సీరియస్ గా తీసుకునే పరిస్థితులు లేవన్నారు. పెద్ద గొంతుతో మాట్లాడినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావన్నారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఏం చేశామనే విషయం ఇది వరకే ప్రజలంతా చూశారన్నారు. రూ. 10 లక్షల కోట్లతో రెండున్నర గంటల పాటు ఆర్టీసీ కళ్యాణ మండపం, పింగళి భవన్ లో వివరించామన్నారు. కేంద్రమంత్రి బెదిరిస్తున్నారని దిగజారి సీఎం మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇవన్నీ దిగజారుడు, దివాళా కోరు ఆరోపణలన్నారు. మూడున్నరేళ్లుగా అంకిత భావంతో తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, కేంద్ర కార్యాలయాలు, విద్యాలయాలు, మౌలిక సదుపాయాలపై కేంద్రానికి వివరించి అభివృద్ధిని దరిచేర్చేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

**తనమీద తప్పు రుద్దితే ఊరుకునేది లేదు**

దేశంలో ఏడు టెక్స్‌టైల్ పార్కులు వస్తే ఒకటి తెలంగాణకు ఇండస్ట్రియల్, కోచ్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు వంటి కీలకమైన ప్రాజెక్టులను తీసుకువచ్చానన్నారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు తాను ప్రాధాన్యతనిస్తానని అన్నారు. అంతేగానీ ప్రాజెక్టులు అడ్డుకోవడం లాంటివి కూడా ఊహించడం తప్పే అవుతుందన్నారు. తాను చిన్నప్పటి నుంచి అయినా ఒక సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసేవాడినని, తాటాకు చప్పుళ్లకు భయపడబోనన్నారు. తనమీద తప్పు రుద్దితే ఊరుకోబోనని హెచ్చరించారు. దేశ ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు వాటికి కట్టుబడి ఉండి వాటిని అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో మేనిఫెస్టోను ప్రకటించిందని ఇవన్నీ అమలు చేయాలని కేంద్రమంత్రి డిమాండ్ చేశారు. ఇవన్నీ అమలు చేయకుండా తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. డిసెంబర్ 24 లోపల రెండు లక్షల ఉద్యోగాల గురించి మాట్లాడరెందుకని నిలదీశారు. రైతులకు సంబంధించి ఇచ్చిన హామీలు మాట్లాడే పరిస్థితి లేదన్నారు. ఇందిరమ్మరైతు భరోసా రూ. 15వేలు, కౌలు రైతులకు రూ. 15వేలు, రైతు కూలీలకు రూ. 12వేలు, పది పంటలపై అదనపు రూ. 5వేల బోనస్, రూ. 5 లక్షల ఇంటి స్థలం, విద్యాభరోసా కార్డు, పెన్షన్ రూ. 4 వేలు లాంటి విషయాలలో తన బాధ్యతను విస్మరించి ప్రవర్తిస్తున్నారని, గాలిమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

**ప్రజల సర్టిఫికెట్ చాటు.. సీఎం సర్టిఫికెట్ అవసరం లేదు**

తనకు రాసిన లేఖలో రూ. 1,66,569.31 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి కూడా ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులకు ఎన్ని నిధులు కేటాయించారో? చెప్పాలని నిలదీశారు. ఈ ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం ఎక్కడైనా హామీ ఇచ్చిందా? మేనిఫెస్టోలో పెట్టిందా? అని నిలదీశారు. సీఎం మాటలకు అధికారులే నవ్వుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. సీఎం ఇచ్చిన వివరాలను ఆయా మంత్రులవారీగా విభజించి జనవరి 23, నితిన్ గడ్కరీ, అశ్వనీ వైష్ణవ్ , మనోహర్ లాల్ కట్టర్ లకు పంపించామన్నారు. ఇంత పద్ధతి ప్రకారం తాము పనిచేస్తామన్నారు. వాస్తవం ఈ రకంగా ఉంటే తాను ప్రాజెక్టులను అడ్డుకుంటున్నామని వితండవాదం చేసే ప్రయత్నాలకు తెరతీశారన్నారు. కేవలం రెండున్నర నెలల్లో ఇంత పెద్ద ప్రాజెక్టులు మంజూరు అవుతాయా? అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు మంజూరు చేయించిందే తానన్నారు. ఈ విషయంలో తాను కేసీఆర్ కు కూడా అనేక లేఖలు రాశానన్నారు. భూసేకరణపై 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని అనేకసార్లు విన్నవించామన్నారు. సీఎం రేవంత్ కు కూడా లేఖ రాశామన్నారు. రింగ్ రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వం వందకోట్లు కేటాయించిందన్నారు. త్వరలో మంజూరు కాబోతుందన్నారు. తొలిదశ పనులపై కేబినెట్ ఓకే చెప్పనుందని, దీనికి సీఎం సర్టిఫికెట్ అవసరం లేదని, తెలంగాణ ప్రజల సర్టిఫికెట్ ఉంటే చాలన్నారు.

**మెట్రో అలైన్ మెంట్ మార్చారు..**
**రూ. 317 కోట్లకు పెంచారు..**

రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఫేజ్ 2 రింగ్ రోడ్డును నిర్మించుకుంటామని అన్ని పత్రికల్లోనూ యాడ్ లు కూడా ఇచ్చారన్నారు. దీనితో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. ఇన్ని లోపభూయిష్ట విధానాలకు పాల్పడుతూ తమపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో 2 ఫేజ్ కేంద్ర ప్రభుత్వం అనుమతి లభించిందన్నారు. సీఎం రేవంత్ రాగానే కేంద్రానికి లేఖ రాసి మెట్రో సమగ్రంగా లేదని 2024 జనవరి 4న ఢిల్లీకి హర్దీప్ సింగ్ పూరిని కలిసి కొత్త ప్రతిపాదన విషయాన్ని తెలిపారన్నారు. 2024 అక్టోబర్ 26 వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగ్ , ప్రణాళిక కేంద్రానికి అందలేదన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం రూ. 234 కోట్లతో ప్రతీ కిలోమీటర్ కు, 76 కి.మీ. పొడవుతో ప్రతీ కిలోమీటర్ కు రూ. 317 కోట్లకు పెంచుకుందన్నారు. తొలిదశలో ఫలక్ నుమా వరకు అయ్యే ఖర్చులో కేంద్రం రూ 1200 కోట్లు మెట్రోకు ఇచ్చామన్నారు. అఫ్జల్ గంజ్ లోనే దాన్ని ఆపివేశారన్నారు. ఒక ప్రాజెక్ట్ ప్రతిపాదన వస్తే ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించాక కేబినెట్ లో సమర్పించాల్సి ఉంటుందన్నారు. మీకే పది నెలలు పడితే ఏ ప్రాతిపదికన కేంద్రం, బీజేపీ, కిషన్ రెడ్డి అడ్డుకున్నారని అంటారని? ప్రశ్నించారు. తెలంగాణలో చేపట్టే ఏ ప్రాజెక్టును ఆలస్యం, అడ్డుకునే అవకాశమే లేదన్నారు. మోదీ నేతృత్వంలో అన్ని పనులు సకాలంలో జరుగుతాయన్నారు.

ముస్లిం రిజర్వేషన్ ల అంశంపై మాట్లాడుతూ, ఆంధ్రలో స్వతంత్రంగా బీజేపీ ప్రభుత్వం వస్తే తప్పకుండారద్దు చేస్తామన్నారు. మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కలుపుతామని ఆ విషయానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ముస్లింలకు ఇప్పటికే ఈబీసీ రిజర్వేషన్లు కల్పించామన్నారు. హైకోర్టు తీర్పును గౌరవించడం ఏ రకంగా తప్పు అవుతుందో? సీఎం రేవంత్ చెప్పాలని నిలదీశారు.

# టెన్త్ పిల్లలకు ఎందుకీ లంచ్ పరీక్ష

(మొదటిపేజీ తరువాయి)
అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు కరెక్ట్? అని ప్రశ్నించారు. ఒక వర్గం వారిని మెప్పించేందుకు యావత్ విద్యార్థుల కడుపు మాడ్చడం న్యాయమా? అని నిలదీశారు తబ్లిగీ జమాతే వంటి విదేశాల్లో నిషేధిత సంస్థ మన రాష్ట్రంలో సభలు నిర్వహించుకుంటే ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేస్తున్నారని, రంజాన్ కు డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు, రంజాన్ కు బహుమతులు అందిస్తారు, మక్కా వెళ్లేందుకు ఉచిత వసతి, రవాణా సదుపాయాలు కల్పిస్తారు, కానీ అయ్యప్ప, భవానీ, హనుమాన్ భక్తులకు మాత్రం ఎలాంటి మినహాయింపులూ ఇవ్వడం లేదన్నారు. హిందూ పండుగలకు ప్రత్యేక నిధులూ కేటాయించరు కానీ పైగా నిబంధనల పేరుతో అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దృష్టిలో ఇదేనా సమానత్వమంటే? హిందువులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చులకనా? కాంగ్రెస్ తీరు తీవ్ర అభ్యంతరకమని సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైం టేబుల్ ను మార్చాలని కోరారు.

# మహిళా దినోత్సవం రోజు మరిన్ని పథకాలు

## పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తులు

### ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క సమీక్ష

### దేశంలో అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలని ఆదేశాలు

**మహా :** మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఆర్థిక రంగంలో తెలంగాణ గ్రామీణ మహిళలు సాధించిన విజయాలను ప్రపంచానికి చాటాలని సూచించారు. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో మహిళా దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న నేపథ్యంలో, మంత్రి సీతక్క అధికారులతో సచివాలయంలో శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెలా గద్దర్, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ బీ.షఫీ ఉల్లా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ హాజరైన సమావేశంలో.. మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ, మహిళా సాధికారత కోసం కొత్తగా తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చించారు.

మహిళా సాధికారతకు , ఆర్థిక స్వావలంబనకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్న నేపథ్యంలో దాన్ని హైలెట్ చేసే విధంగా మహిళా దినోత్సవ వేదికగా కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. లక్ష మంది మహిళలతో తలపెట్టిన సభకు.. రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా, డిప్యూటి సీఎం, ఇతర మంత్రులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో పలు కొత్త పథకాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అందులో ముఖ్యంగా ప్రతి జిల్లాల్లో మహిళా సంఘాలచే ఏర్పాటు కాబోయే సోలార్ విద్యుత్ ప్లాంట్లకు సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. మొత్తం 32 జిల్లాల్లో జిల్లాకు 2 మేగా వాట్ల చొప్పున మొత్తం 64 మేగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయి. మొదటి విడతలో 50 ఆర్టీసీ అద్దె బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నారాయణపేట జిల్లాల్లో మహిళా సంఘాలు ప్రారంభించిన పెట్రోల్ బంక్ తరహాలోనే మిగిలిన 31 జిల్లాల్లోనూ పెట్రోల్ బంకులు ప్రారంభించేలా బీ పీ ఎల్, హెచ్ పీ సీ ఎల్ , ఐఓసీఎల్ వంటి అయిల్ కంపెనీతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. దీంతో పాటు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందచేయనున్నారు. ఈ ఏడాది కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన 400 మంది మహిళా సంఘ సభ్యులకు రూ.40 కోట్ల ప్రమాధ భీమా చెక్కులను అందచేస్తారు. ఇక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 14 వేలకు పైగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాల ప్రక్రియను లాంచ్ చేయనున్నారు. ఇక ఇందిరా మహిళా శక్తి2025 విధానాన్ని విడుదల చేయనున్నారు.



ఇవే కాకుండా మహిళా ప్రాంగణాల్లో మహిళలకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో ఆయా మహిళలకు సబ్సిడీలో ఆటోలు అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేసేలా ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. వీటితో పాటు మహిళల భద్రత, ఆరోగ్యం, ఆర్థిక పటిష్టత కోసం మరి కొన్ని పథకాలను ప్రారంభించే అవకాశం ఉంది. ఇక పలు రాష్ట్రాల్లో మహిళా సంక్షేమం కోసం అవలంభిస్తున్న విధి విధానాలను అధ్యయనం చేసి, దేశంలోకెల్లా అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసు

## శ్రవణ్‌కుమార్‌కు హైకోర్టులో చుక్కెదురు

**మహా :** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌కుమార్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఛార్జ్‌షీట్‌లో పేరున్న వ్యక్తి.. చట్టప్రకారం నడుచుకోవాలని స్పష్టం చేసింది. దర్యాప్తు వివరాల ఆధారంగా నిందితుడు కొన్ని నెలలు పరారీలో ఉన్నందున ముందస్తు బెయిల్‌కు అర్హత లేదని పేర్కొంది. పోలీసుల విచారణకు హాజరుకానందున శ్రవణ్‌కుమార్‌కు బెయిల్ ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది.

# తీన్మార్ మల్లన్నకు బిగ్ షాక్

## కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్

### పార్టీ వ్యతిరేక కార్యకలపాలతో నిర్ణయం



**మహా :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ అధిష్టానం షాకిచ్చింది. పార్టీ నుంచి అతడ్ని సస్పెండ్ చేసింది. పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారంటూ ఇటీవల షోకాజ్ నోటీసులు జారీ చేయగా వాటికి మలన్న సమాధానం ఇవ్వలేదు. దీంతో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ చిన్నారెడ్డి మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. జర్నలిస్టుగా వృత్తి జీవితాన్ని ప్రారంభించిన మల్లన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన ఆయన బీజేపీలో చేరారు. అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో వరంగల్‌ఖమ్మంనల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక రాగా.. కాంగ్రెస్ పార్టీ తరపున 2024లో పోటీ చేసి విజయం సాధించారు. అయితే ఇటీవల ఆయన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై మల్లన్న తీవ్ర విమర్శలు చేశారు. బీసీ కుల గణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు చేయటంతో పాటుగా కుల గణన సర్వే పత్రాలను తగులబెట్టారు. కాంగ్రెస్ పార్టీలోని ఓ వర్గాన్ని టార్గెట్ చేసి అనుచిత వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే పత్రాలు తగులబెట్టడంపై పార్టీ సీరియస్ అయింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు మల్లన్నపై హైకమాండ్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 5న మల్లన్నకు పీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఫిబ్రవరి 12న లోపల వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులు పేర్కొంది. వివరణ ఇవ్వకపోవడంతో మల్లన్నపై సస్పెన్షన్ వేటు పడింది. తాజాగా కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు స్వీకరించగా ఆమెను బాధ్యతలు చేపట్టిన రోజు వ్యవధిలోనే మల్లన్నపై వేటు పడింది. మల్లన్న సస్పెన్షన్‌తో మీనాక్షి నటరాజన్ పని మొదలుపెట్టింది. కాగా, పార్టీ లైన్ క్రాస్ చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సస్పెన్షన్‌పై మల్లన్న ఏ విధంగా స్పందిస్తారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

**గీత దాటితే వేటు తప్పదు :**
**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. కులగణనకు సంబంధించిన పత్రాలను తగులబెట్టడం తీవ్రంగా పరిగణించామని పేర్కొన్నారు. పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన షోకాజ్ నోటీస్‌కు మల్లన్న నుంచి సమాధానం రాలేదని, అన్ని అంశాలు పరిశీలించిన తర్వాతే క్రమశిక్షణ కమిటీ మల్లన్నపై సస్పెన్షన్ వేటు వేసిందని తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించిన ఆయన, వ్యక్తుల స్థాయికి, ప్రాంతాలకు, కులాలకు, మతాలకు సంబంధం ఉండదని స్పష్టం చేశారు.

ANN తెలుగు
మహా పత్రిక 03
ఆదివారం, హైదరాబాద్ | 02-03-2025 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM

# థియేటర్లలోకి పిల్లలకు ప్రవేశం

## ఆంక్షలను సవరించిన హైకోర్టు

### గత ఉత్తర్వులపై అభ్యంతరం తెలిపిన మల్టీప్లెక్స్ థియేటర్ యాజమాన్యాలు



**మహా :** థియేటర్లలోకి పిల్లల ప్రవేశంపై విధించిన ఆంక్షలను హైకోర్టు సవరించింది. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు ఆంక్షలను సడిలిస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. గేమ్ ఛేంజర్ సినిమాకు ప్రత్యేక షోలకు అనుమతించడంతో పాటు టికెట్ ధరలను పెంచుకునేలా ప్రభుత్వం అనుమతించింది. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా హైకోర్టు థియేటర్లపై ఆంక్షలు విధించింది. 16 ఏళ్లలోపు పిల్లలను రాత్రి 11 తర్వాత, ఉదయం 11 గంటల్లోపు షోలకు అనుమతించొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో ప్రభుత్వం అన్నివర్గాలతో చర్చించి విధి విధానాలు రూపొందించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి వరకు 16 ఏళ్లలోపు పిల్లల్ని నిర్దేశించిన సమయాల్లో మాత్రమే అనుమతించాలని హైకోర్టు పేర్కొంది. హైకోర్టు ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ థియేటర్ల యాజమాన్యాల సంఘం మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. పిల్లల ప్రవేశంపై ఆంక్షల వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసే ముందు మల్టీప్లెక్స్ థియేటర్ల వాదనలను పరిగణలోకి తీసుకుంటే బాగుండేదని న్యాయవాది వాదించారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు ఆంక్షలను సడలించాలని పిటిషనర్ల న్యాయవాది కోర్టును కోరారు. హైకోర్టు ఆదేశాల మేరకు 16 ఏళ్లలోపు పిల్లల్ని ప్రస్తుతం రాత్రి 11 గంటల తర్వాత, ఉదయం 11లోపు అనుమతించడం లేదని హోంశాఖ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు, ఇది వరకు జారీ చేసిన ఉత్తర్వులను సవరించింది. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు మల్టీప్లెక్స్ థియేటర్లలోకి 16 ఏళ్ల లోపు పిల్లల్ని ఏ సమయంలోనైనా అనుమతించేలా ఉత్తర్వులను సవరించింది. ప్రత్యేక షోలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు విషయంలో ప్రభుత్వానికి హైకోర్టు గత విచారణ సందర్భంగా జారీ చేసిన ఉత్తర్వులు యథావిధిగా కొనసాగనున్నాయి. ప్రత్యేక షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ జారీ చేసిన మెమోలను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు ఇది వరకే హైకోర్టుకు నివేదిక సమర్పించింది. అప్పట్లో పుష్ప 2 ప్రదర్శన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి, బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో అప్పట్లో పిల్లలను 11 దాటిన తర్వాత థియేటర్లకు అనుమతించవద్దని హైకోర్టులో పిటిషన్ వేశారు. దానిపై చర్చించిన న్యాయస్థానం పిల్లలను థియేటర్లకు అనుమతించవద్దని తెలిపింది. తాజాగా ఈ ఉత్తర్వులను సవరిస్తూ పిల్లలను అనుమతించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# కాంగ్రెస్ ఆశావహుల్లో పదవులపై మొదలైన హడావిడి

- ఎమ్మెల్యేలు, మంత్రుల వద్దకు క్యూ కడుతున్న ద్వితీయ శ్రేణి నేతలు
- పార్టీ కోసం పని చేసిన వైనాన్ని గుర్తు చేస్తున్న పలువురు
- 10 ఏళ్ళ బీఆర్ఎస్ పాలనలో పోరాటాల పునశ్చరణ
- మార్కెట్ కమిటీలు, వక్ఫ కమిటీలు, అర్భన్ పాలక మండళ్ళలో చోటు కోసం ప్రయత్నాలు
- గ్రంథాలయ సంస్థలు, దేవాలయ కమిటీల పోస్టుల కోసం దరఖాస్తులు



మహా : నామినేటెడ్ పోస్టుల భర్తీపై కాంగ్రెస్ అధిష్టానం చేసిన ప్రకటనతో అధికార పార్టీలోని పలువురు నేతలు ప్రయత్నాలను వేగవంతం చేశారు. పీసీసీ కార్యవర్గ సమావేశం సందర్భంగా ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 10 లోగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. దీంతో గత కొన్నాళ్ళుగా పదవులపై ఆశలు పెట్టుకున్న నేతలు తమ తమ ప్రాంతాలలోని ఎమ్మెల్యేల వద్దకు పరుగులు పెడుతున్నారు. పదేళ్ళుగా పార్టీ కోసం పని చేసిన వైనంతో పాటు బీఆర్ఎస్ తో ఎదుర్కొన్న ఇబ్బందులను మరోసారి గుర్తు చేస్తూ నామినేటెడ్ పోస్టులకు సిఫార్సు చేయాలని అభ్యర్థిస్తున్నారు. ఖాళీగా ఉన్న రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులతో పాటు జిల్లా స్థాయి పదవులనూ భర్తీ చేస్తామని, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోస్టులకు డిమాండ్ దేవాలయ కమిటీలను నియమిస్తామని సీఎం ప్రకటించారు. అగదే విధంగా గ్రంథాలయ, వక్స్, ఆత్మ కమిటీలకు కూడా స్థానిక నేతలతోమే భర్తీ చేయనున్నామని సంకేతాలను ఇచ్చారు. ఈ నేపథ్యంలో కొంత మంది ఆషావహులు ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకునేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారు ఎమ్మెల్యేల వద్దకు క్యూ కడుతున్నారు. జిల్లాల్లో మార్కెట్ కమిటీ పాలక వర్గాలు, దేవాలయాల కమిటీలతో పాటు జిల్లా గ్రంథా లయ సంస్థల చైర్మన్, డైరెక్టర్ పదవులు చాలానే ఉంటాయి. వీటితోపాటు వర్ఫ బోర్డు జిల్లా పాలక వర్గాలు, ఆత్మ కమిటీలు, అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీల పాలక వర్గాలను నామినేషన్ పద్ధతిలో భర్తీ చేసుకునే అవకాశం ఉంది. ఈ పజదవులన్నీ స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో పాటు రాష్ట్ర స్థాయి నేతల సూచనల మేరకే భర్తీ చేసే అవకాశాలుంటాయి. దీంతో ద్వితీయ శ్రేణి నాయకులు స్థానిక ఎమ్మె ల్యేలు, మంత్రుల వద్దకు క్యూ కడుతున్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి లు స్పష్టత ఇవ్వడంతో ఇదే సరైన సమయమని ద్వితీయ శ్రేణి నేతలు భావిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జర గనున్న నేపథ్యంలో ఈ సారి పదవుల కేటాయింపు ఆసక్తికరంగా మారింది. నామినేటెడ్ పదవులు పొందిన వారు స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సి ఉంటుంది. అలా సత్తా ఉన్న వారికే పదవులు దక్కే అవకాశం ఉందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ఎంపిక కూడా చాలా జాగ్రత్తగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే మొదటి నుంచీ పార్టీ కోసం పని చేసిన వారికే ప్రాధాన్యం ఉంటుందని నేతలు స్పష్టం చేయడంతో పదేళ్ళు అధికార బీఆర్ఎస్ పై జరిపిన పోరాటాలు, చేసిన ఉద్యమాలను కూడా ప్రజా ప్రతినిధుల ముందు ఆషావహులు గుర్తు చేస్తున్నారు. సామాజిక సమీకరణాలను కూడా పార్టీ పరిగణనలోకి తీసుకునే అవకాశాలుండటంతో ఆ కోణంలో కొంత మంది ప్రయత్నాలను ప్రారంభించారు. ఏది ఏమైనా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జిల్లాల స్థాయిలో జరగబోయే నామినేటెడ్ పోస్టుల భర్తీకి ప్రాధాన్యం ఏర్పడింది. అందివచ్చిన అకాశాన్ని ఏ మాత్రం జారవిడుచుకోవద్దన్న సంకల్పంతో ఉన్న చాలా ఐంది తమ తమ నాయకుల ముందు మనసులోని మాటను బహిర్గతం చేస్తూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో జిల్లాలలోని ప్రజా ప్రతినిధుల నివాసాలు, అధికారిక కార్యాలయాలలో మరోసారి సందడి వాతావరణం నెలకొంది.

# అవసరమైతే రాజీనామా చేస్తా

## కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

### మంత్రిపదవిలో అవకాశం ఇవ్వాల్సిందే

### రాష్ట్ర జనాభాలో సగం మంది ఇక్కడే ఉన్నారు



**మహా :** కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరిగినా రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే రాష్ట్ర జనాభాలో సగం జనాభా రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే ఉన్నారన్నారు. సగం జనాభా ఉన్న చోట ఒక్క మంత్రి కూడా లేడన్నారు. గెలిచిన వాళ్లలో తాను ఒక్కడినే ఉన్నట్లు చెప్పారు. తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని పేర్కొన్నారు. సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదునుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, పార్టీ ఎవరిని గెలిపించమని ఆదేశిస్తే వారిని గెలిపిస్తానని సంచలన ప్రకటన చేశారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కనీసం ఆరుగురు మంత్రులు ఉండేవారని గుర్తుచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక నేతలకు మంత్రి పదవి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలోకి ఎవరొచ్చినా గౌరవం ఇవ్వాలి కానీ పదవులు ఇవ్వొద్దు అని కోరారు. కొత్తగా చేరిన వాళ్లను మంత్రులుగా తీసుకోవద్దని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కన పెట్టడం సరైంది కాదని హితవు పలికారు. కనీసం పదేండ్లు కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్ళ పాటు పార్టీ కోసం కష్టపడ్డ వారు చాలా మంది ఉన్నారని, బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలు చాలా మంది ఇబ్బందులకు గురైనవారున్నారన్నారు. వారందరికీ ఇప్పుడు పార్టీ గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

# కొచ్చి తరహాలో వరంగల్ విమానాశ్రయం

## ప్రతీ నెలా నివేదిక అందించాలి

### మామునూరు విమానాశ్రయంపై సీఎం సమీక్ష

**మహా :** వరంగల్ మామునూరు విమానాశ్రయం కేరళ కొచ్చి విమానాశ్రయం తరహాలో ఉండాలని, ప్రతి నిత్యం రాకపోకలతో విమానాశ్రయంలో కార్యకలాపాలు జరిగేలా డిజైన్ రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వరంగల్ విమానాశ్రయాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాలన్నారు. విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో శనివారం ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ, పెండింగ్ అంశాల వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైన తొందరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి డిజైనింగ్ కు పంపించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి నిరంతరం సమీక్షలు చేస్తూ ప్రతీ నెలా తనకు ప్రగతి నివేదిక అందించాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసిన ముఖ్యమంత్రికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# కుంభమేళాలో సేవలందించిన పోలీసులకు స్పెషల్ బోనస్, స్పెషల్ లీవ్


- 45 రోజుల పాటు సాగిన ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం
- కుంభమేళాలో సేవలు అందించిన 75 వేల మంది పోలీసులు
- ఒక్కొక్కరికి రూ.10 వేల బోనస్, 7 రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించిన యోగి సర్కారు
- ప్రతి పోలీసులకు మహా కుంభ్ సేవా పతకం అందించాలని నిర్ణయం

**మహా :** 144 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే మహా కుంభమేళా ఈ ఏడాది జయప్రదంగా ముగిసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ కార్యనిర్వహణశక్తికి సవాల్ గా నిలిచిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొన్ని ఘటనల మినహా ప్రశాంతంగా ముగిసింది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు అవిశ్రాంతంగా సాగిన కుంభమేళా క్రతువులో 62 కోట్ల మందికి పైగా భక్తులు పాలుపంచుకున్నారు. ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి తరించిపోయారు. ఇక, కుంభమేళా ఇంత దిగ్విజయంగా జరిగిందంటే అందులో పోలీసుల పాత్ర ఎనలేనిది. రేయింబవళ్లూ విధులు నిర్వహిస్తూ, నిత్యం తరలివచ్చే కోట్లాది మంది భక్తులను నియంత్రిస్తూ వారు అందించిన సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పోలీసుల సేవలకు తగిన గుర్తింపు ఇచ్చింది. మహా కుంభమేళాలో సేవలు అందించిన 75 వేల మంది పోలీసులకు రూ. 10 వేల చొప్పున స్పెషల్ బోనస్ ప్రకటించింది. అంతేకాదు, వారికి 7 రోజుల స్పెషల్ లీవ్ కూడా మంజూరు చేసింది. వారికి మహా కుంభ్ సేవా పతకం కూడా అందించనుంది. యూపీ ప్రభుత్వ ప్రకటనతో పోలీసులు ఆనందోత్సాహలకు లోనయ్యారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పోలీసులు ఓ కవితను కూడా చదివి వినిపించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

# అక్రమ ఖనిజ తవ్వకాలపై ఉక్కుపాదం

## ప్రభుత్వ పనులకు టీజీ ఎండీసీ నుంచే ఇసుక సరఫరా


### మైనర్ మినరల్స్ బ్లాక్‌ల వేలానికి టెండర్లు పిలవాలి.. గనుల శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు.

హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కె.శశాంక, గనుల శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్, టీజీఎండీసీ ఎండీ సుశీల్ కుమార్ పాల్గొన్నారు.



# సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇక సర్దుకోవాల్సిందే..!

ఆటోమేషన్... ఈ పదం జాబ్ మార్కెట్‌ను వణికిస్తోంది. ముఖ్యంగా టెక్ పరిశ్రమలో ఉద్యోగులకు గుబులు పుట్టిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విస్తరణతో చాలా కంపెనీలు ఆటోమేషన్ బాట పట్టాయి. దీంతో ఉద్యోగుల మనుగడకు ముప్పు ఏర్పడింది. తాజాగా ఇన్‌మోబి సంస్థ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్ తివారీ పిడుగులాంటి వార్త చెప్పారు.

**వారికి ఉద్యోగాలు ఉండవు**

ఈ ఏడాది చివరి నాటికి సాఫ్ట్ వేర్ కోడింగ్ లో తమ సంస్థ 80 శాతం ఆటోమేషన్ ను సాధిస్తుందని, ఫలితంగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్లకు ఉద్యోగాలు పోతాయని నవీన్ తివారీ వెల్లడించారు. 'మా సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు వెళ్లిపోతారని అనుకుంటున్నాను. రెండేళ్లలో వారికి ఉద్యోగాలు ఉండవు' అని ప్రారంభ దశ ఇన్వెస్ట్ మెంట్ ప్లాట్ ఫామ్ లెట్స్ వెంచర్ నిర్వహించిన కార్యక్రమంలో తివారీ అన్నారు. 'ఈ ఏడాది చివరి నాటికి సాఫ్ట్ వేర్ కోడింగ్ లో 80 శాతం ఆటోమేషన్ ను నా సీటీవో (చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ) అందిస్తారు. ఇప్పటికే 50 శాతం సాధించాం. యంత్రం సృష్టించిన కోడ్లు వేగంగా, మెరుగ్గా ఉంటాయి. అలాగే అవి తమను తాము సరిచేసుకోగలవు" అని ఆయన లెట్స్ వెంచర్ సీఈవో శాంతి మోహన్‌తో అన్నారు.

**మిమ్మల్ని మీరు అప్‌గ్రేడ్ చేసుకోండి..**

అత్యంత ప్రత్యేకమైన ఉద్యోగాలకు మొదట కృత్రిమ మేధ (ఏఐ) వస్తుందని, ఉద్యోగులు తమను తాము అప్ గ్రేడ్ చేసుకోవాలని తివారీ పిలుపునిచ్చారు. "మిమ్మల్ని మీరు అప్ గ్రేడ్ చేసుకోండి, మిమ్మల్ని అప్ గ్రేడ్ చేయమని నన్ను అడగకండి. ఎందుకంటే ఇది మనుగడ. మీ కింద ప్రపంచం మారుతోంది' అని ఉద్యోగులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# నియోజకవర్గానికి ఒక ఏటీసీ

## సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

**మహా :** ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏటీసీ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఐటీఐలన్నింటినీ ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాల్సిందేనని, ఐటీఐలు లేనిచోట ఏటీసీలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం కార్మిక శాఖపై సమీక్షించిన సీఎం రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీ) అప్ గ్రేడ్ చేసే ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. నియోజకవర్గ కేంద్రాల్లో లేదా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలని, ఏటీసీలలో అవసరమైన సిబ్బంది ఇతర వివరాలను అధికారులు సీఎంకు అందించారు. సిబ్బంది నియామకంపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధులు ప్రభుత్వం వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్‌పై పూర్తిస్థాయి అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

EDITORIAL సంపాదకీయం

# ఆచరణే కాంగ్రెస్ సమస్య

*తెలంగాణ కాంగ్రెస్ లోపాలు, తప్పులపై స్వీయసమీక్ష చేసుకుని నిజాయితీగా వాటిని అంగీకరిస్తోంది. ఏడాదికాలం తర్వాత ఇది స్పష్టంగా కనిపిస్తున్న మార్పే. అయితే కాంగ్రెస్ కు సమస్య తెలిసినా, పరిష్కారం కూడా తెలిసినా.. దాని ఆచరణలోనే అంతులేని జాప్యం కనబడుతోంది. కాంగ్రెస్ సమస్యలకు మూలకారణం ఆచరణలో అడ్డంకులు, నిర్లక్ష్యమే. అయితే పార్టీ ఇన్ ఛార్జిగా రాహుల్ గాంధీ మీనాక్షి నటరాజన్ ను పంపడంతో ఇక కాంగ్రెస్ సెట్ రైట్ అవుతుందన్న అభిప్రాయం వినబడుతోంది. కార్పోరేషన్ పదవులు, మార్కెట్ పదవులు పొందిన వారు సైలెంట్ అయిపోయారని, పనిచేయకుంటే వారికి రెన్యువల్ ఉండదని సీఎం రేవంత్ కుండబద్దలు కొట్టడంతో ఇకనైనా పని జరుగుతుందేమో చూడాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై వరుసగా విరుచుకుపడుతుండడంతో గతంలో కేసీఆర్ పొలిటికల్ మోడల్ నే సీఎం కూడా ఎన్నుకున్నట్లు కనబడుతోంది.*

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

**కాంగ్రెస్ పార్టీలో అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే జోష్ తగ్గింది. కార్పోరేషన్ చైర్మన్ పదవులు దక్కిన నేతల్లో 80శాతానికి పైగా కామ్ కాగా, 30కు పైగా పదవులు ఇచ్చినా పెద్దగా జోష్ రాలేదు. సంస్థాగతంగా కొన్ని జిల్లాలకు జిల్లా పార్టీ అధ్యక్షులే లేకపోగా, పార్టీ కమిటీలు కానీ.. నామినేటెడ్ పదవులు కానీ కొన్ని జిల్లాలకు లేనే లేవు.**

తెలంగాణ కాంగ్రెస్ ప్రస్తుత స్థితిని సమీక్షించుకుని సరైన దిశలో వెళ్ళాలని నిర్ణయించుకున్నట్లు తాజా అడుగులు స్పష్టం చేస్తున్నాయి. స్వయంగా ముఖ్యమంత్రే పార్టీలో, యంత్రాంగంలో తనకు ఎదురైన సమస్యలు.. చేయాల్సిన పనులను ఖుల్లంఖుల్లా అందరిముందే కుండబద్దలు కొట్టాడు. గత రెండుమాసాలుగా కాంగ్రెస్ లో మథనం సాగుతుండగా, సీఎం పూర్తిస్థాయిలో సమస్యను

> **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై వరుసగా విరుచుకు పడుతుండడంతో గతంలో కాంగ్రెస్ ను తగ్గించేందుకు బిజెపిపై దాడిని పెంచిన కేసీఆర్ పొలిటికల్ మోడల్ నే సీఎం కూడా ఎన్నుకున్నట్లు కనబడుతోంది.**

గుర్తించారు. హైకమాండ్ కూడా సమస్య గుర్తించింది. జ్ఞానోదయం అయింది. నాయకులు కోరుకునేది, కార్యకర్తలు కోరుకునేది, పార్టీ శ్రేయోభిలాషులు కోరుకునేది అదే. కాంగ్రెస్ లో ఉన్న ప్రజాస్వామిక లక్షణమే.. మార్పు కోరుకున్నవారికి లాంతరైంది. సరైన దశదిశలో పనిచేయడం లేదన్న అభిప్రాయం విస్తరించకుండానే.. పూర్తిస్థాయిలో సమస్యను గుర్తించింది. ఇలాంటి సమీక్షలు జరిగితే.. అధికారపార్టీకి తిరుగుండదు. క్షేత్రస్థాయి వరకు క్యాడర్ సమస్యను, ప్రజల గుండెచప్పుడు ను సరైన ఫీడ్ బ్యాక్ ద్వారా తెలుసుకుని, ఆ గ్యాప్ ను అంగీకరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసం. ఇలా నిజాయితీగా సమస్యను గుర్తించి పరిష్కరించడం వల్లే వేగంగా కాంగ్రెస్ పార్టీని పరుగులెత్తించి అధికారంలోకి రేవంత్ రెడ్డి తీసుకురాగలిగారు. ఏడాదికాలంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు.. ప్రచార వైఫల్యాలు అన్నీ నాయకత్వం కళ్ళముందు, ప్రజల కళ్ళముందు ఉన్నాయి. బిఆర్ఎస్ తన శక్తియుక్తులు ప్రదర్శించడం వల్ల కాంగ్రెస్ పార్టీ అప్రమత్తంగా ఉండాల్సి వస్తోంది. జాగ్రత్తగా ఉంటోంది.

సమీక్షలతో.. కాంగ్రెస్ కు గుడ్ టైమ్ వచ్చినట్లేనని, అయితే తీసుకున్న నిర్ణయాలు చకచకా అమలుచేయకుంటే ఎన్ని సమీక్షలు చేసినా ఉపయోగం ఏమీ ఉండదని క్యాడర్ పెదవివిరుస్తున్నారు. రెండు నెలల క్రితం కేసీ వేణుగోపాల్ నేతలకు క్లాస్ పీకి వారం రోజుల్లో పదవులు భర్తీచేయాలని ఆదేశించినా.. పదవుల్లో ఉన్న నేతలకు మనసొప్పడం లేదన్న అభిప్రాయం విస్తారంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే జోష్ తగ్గింది. కార్పోరేషన్ చైర్మన్ పదవులు దక్కిన నేతల్లో 80శాతానికి పైగా కామ్ కాగా, 30కు పైగా పదవులు ఇచ్చినా పెద్దగా జోష్ రాలేదు. సంస్థాగతంగా కొన్ని జిల్లాలకు జిల్లా పార్టీ అధ్యక్షులే లేకపోగా, పార్టీ కమిటీలు కానీ.. నామినేటెడ్ పదవులు కానీ కొన్ని జిల్లాలకు లేనే లేవు. హైదరాబాద్, ఆదిలాబాద్ లాంటి జిల్లాలకు ఏ పదవులూ లేవు. దీంతో సమతుల్యత లోపించింది. ఇక మార్కెట్ కమిటీ పదవుల నియామకాల్లో కూడా అధికారయంత్రాంగం, మంత్రుల పేషీల్లో విపరీతమైన నిర్లక్ష్యం కనబడుతుండగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా దీనిని కుండబద్దలు కొట్టారు. మార్కెట్ కమిటీల ప్రతిపాదనలు వచ్చినా మంత్రుల పేషీల్లో విపరీత నిర్లక్ష్యం కనబడుతోంది. కొందరు అధికారులు మంత్రులకంటే, ప్రభుత్వం కంటే తామే సూపర్ బాస్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కార్పోరేషన్ల డైరెక్టర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. డిసిసిలు, మండల పార్టీ అధ్యక్షులే కాదు.. రాష్ట్ర కార్యవర్గం కూడా నియమించుకోలేని పరిస్థితి ఉన్నది. హైకమాండ్ ఎన్నిసార్లు చెప్పినా.. రాష్ట్రంలో పదవుల్లో ఉన్న నేతల మధ్య పదవుల పంపకంపై ఏకాభిప్రాయం రాకపోవడం జాప్యానికి కారణంగా కనబడుతుంది. ఇపుడు అన్నింటినీ సమీక్షించుకుని వాస్తవాలు గుర్తించడంతో జోష్ ప్రాప్తిరస్తు అని హైకమాండ్ అంటోంది. మీనాక్షి నటరాజన్ రాక తర్వాత నిర్ణయాలలో వేగం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అందుకు నిదర్శనంగా గత కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ ప్రతిపాదనపై నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 4నుండి సమావేశాల నిర్వహణకు మీనాక్షి నిర్ణయం తీసుకోగా, సమీక్షల అనంతరం క్యాడర్ లో జోష్ నిండే నిర్ణయాలు తీసుకుంటారన్న అభిప్రాయం ఉంది. కాంగ్రెస్ క్యాడర్ పట్టుదలతో అధికారంలోకి వచ్చినా.. గ్రామకమిటీల నిర్మాణం అనివార్యమని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. సంస్థాగతంగా అన్ని స్థాయిల్లో కమిటీల ఏర్పాటు, స్థానిక ఎన్నికలతో పార్టీలో జోష్ వస్తుందన్న నిర్ణయానికి పార్టీ వచ్చింది. అమలులో సమస్యలు లేకుంటే.. కాంగ్రెస్ విజయాల బాట పట్టడానికి పెద్ద సమస్యేమీ ఉండదు. బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాడుతున్నా.. ఇంకా ప్రజలకు పూర్తి గురి కుదరలేదు. ఈ అంచనాతోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కూడా బిఆర్ఎస్ దూరంగా ఉంది.




> **తెలంగాణ కాంగ్రెస్ ప్రస్తుత స్థితిని సమీక్షించుకుని సరైన దిశలో వెళ్ళాలని నిర్ణయించుకున్నట్లు తాజా అడుగులు స్పష్టం చేస్తున్నాయి. స్వయంగా ముఖ్యమంత్రే పార్టీలో, యంత్రాంగంలో తనకు ఎదురైన సమస్యలు.. చేయాల్సిన పనులను ఖుల్లంఖుల్లా అందరిముందే కుండబద్దలు కొట్టాడు.**

> **క్షేత్రస్థాయి వరకు క్యాడర్ సమస్యను, ప్రజల గుండెచప్పుడు ను సరైన ఫీడ్ బ్యాక్ ద్వారా తెలుసుకుని, ఆ గ్యాప్ ను అంగీకరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసం. ఇలా నిజాయితీగా సమస్యను గుర్తించి పరిష్కరించడం వల్లే వేగంగా కాంగ్రెస్ పార్టీని పరుగులెత్తించి అధికారంలోకి రేవంత్ రెడ్డి తీసుకురాగలిగారు.**

> **సమీక్షలతో.. కాంగ్రెస్ కు గుడ్ టైమ్ వచ్చినట్లేనని, అయితే తీసుకున్న నిర్ణయాలు చకచకా అమలు చేయకుంటే ఎన్ని సమీక్షలు చేసినా ఉపయోగం ఏమీ ఉండదని క్యాడర్ పెదవి విరుస్తున్నారు. రెండు నెలల క్రితం కేసీ వేణుగోపాల్ నేతలకు క్లాస్ పీకి వారం రోజుల్లో పదవులు భర్తీ చేయాలని ఆదేశించినా.. పదవుల్లో ఉన్న నేతలకు భర్తీకి మనసొప్పడం లేదన్న అభిప్రాయం విస్తారంగా ఉంది.**

> **మీనాక్షి నటరాజన్ రాక తర్వాత నిర్ణయాలలో వేగం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అందుకు నిదర్శనంగా గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ ప్రతిపాదనపై నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 4నుండి సమావేశాల నిర్వహణకు మీనాక్షి నిర్ణయం తీసుకోగా, సమీక్షల అనంతరం క్యాడర్ లో జోష్ నిండే నిర్ణయాలు తీసుకుంటారన్న అభిప్రాయం ఉంది.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలిసి బయటికొచ్చిన తర్వాత నుండి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ఫైర్ అవుతున్నారు. తెలంగాణ ప్రగతికి కిషన్ రెడ్డి సైంధవుడిలా దాపురించాడని, అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్నాడని మండిపడుతున్నారు. చిట్ చాట్ నిర్వహించి భగ్గుమనడంతో పాటు తొమ్మిదిపేజీల లేఖ విడుదల చేశారు. తర్వాత మీడియా సమావేశం నిర్వహించి మరీ ఆగ్రహించారు. ఎన్నిసార్లు తిరిగినా.. ఎందుకు పనులు చేయడం లేదన్న ప్రశ్నకు మీ కేబినెట్ మినిస్టర్ గుర్తుచేస్తే ఎపుడో అయిపోయేది కదా, ఆయన ముందుకు ఫైల్ వెళ్ళినా సంబంధం లేదన్నట్లు వ్యవహరించారని ఓ పెద్దాయన చెప్పడంతో అసలు విషయం సీఎంకు బోధపడింది. రాష్ట్ర ప్రజలకు సౌకర్యాన్నిచ్చే పనులకు కూడా ఎందుకు మద్దతుగా నిలవడంలేదన్న ఆగహంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై సీఎం తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. అయితే ఆరుగ్యారంటీల వైఫల్యాన్ని సీఎం మామీద నెట్టేసి.. చేతులుదులుపుకోవాలని చూస్తున్నట్లు కిషన్ రెడ్డి ఫైరవుతున్నారు. ముఖ్యమంత్రి ప్రధానిని కలిసిన తర్వాత, కేంద్రమంత్రిపై ఒత్తిడి పెంచిన తర్వాతే వరంగల్ ఎయిర్ పోర్ట్ కు క్లియరెన్స్ లభించినట్లు లేఖ విడుదలైంది. ఎస్ ఎల్ బిసి విషాద ఘటన ప్రాజెక్టు భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తుండగా.. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కవిత పోటాపోటీ పర్యటనలు స్థానికంగా ఎలా ఉన్నా.. పార్టీకి మైలేజీ ఇచ్చే స్థాయిలో లేవన్న చర్చ బిఆర్ఎస్ వర్గాల్లో ఉంది. కేసీఆర్ జన్మదిన వేడుకలు, కేసీఆర్ తెలంగాణ భవన్ సమావేశం క్యాడర్ కు భవిష్యత్ పై ఆశలు కలిగించినా, తర్వాత జోష్ తగ్గినట్లు కనిపించడానికి కారణం ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండడమేనన్న అభిప్రాయాలు వినబడుతున్నాయి. తెలంగాణ బిజెపి అధ్యక్షపదవిపై ఎప్పటిలాగే తేలని పంచాయతీ కొనసాగుతుండగా, జాతీయ అధ్యక్షుడి నియామకం తర్వాతే ఇది ముందుపడే సూచనలు కనబడుతున్నాయి.

> **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలిసి బయటికొచ్చిన తర్వాత నుండి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ఫైర్ అవుతున్నారు. తెలంగాణ ప్రగతికి కిషన్ రెడ్డి సైంధవుడిలా దాపురించాడని, అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్నాడని మండిపడుతున్నారు. దీనిపై ఢిల్లీలో రకరకాల చర్చలు సాగుతున్నాయి.**

> **ముఖ్యమంత్రి ప్రధానిని కలిసిన తర్వాత, కేంద్రమంత్రిపై ఒత్తిడి పెంచిన తర్వాతే వరంగల్ ఎయిర్ పోర్ట్ కు కేంద్రం క్లియరెన్స్ లభించినట్లు లేఖ విడుదలైంది. ఇలాంటి దూకుడు రాజకీయాలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తిరుగులేదు.**

# కనిపించిన నెలవంక

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
9247580946

## రంజాన్ నెల ఆరంభం

### నెల రోజులూ ఉపవాసాలు, దానధర్మాలు

**మహా :** ముస్లింలు జరుపుకునే పండుగల్లో అత్యంత ముఖ్యమైనది రంజాన్ నిన్న శుక్రవారం నెలవంక కనిపిస్తాడని అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. కానీ దేశ వ్యాప్తంగా ఏ ప్రాంతంలోనూ కనిపించలేదు. తాజాగా శనివారం నెలవంక దర్శనం ఇవ్వడంతో ముస్లింలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నుంచి దేశ వ్యాప్తంగా రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలు రంజాన్ పండుగ కు పకడ్బంధీ ఏర్పాట్లు చేశారు. మరోవైపు ఇప్పటికే రంజాన్ పండుగ వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఉపవాస దీక్షల నేపథ్యంలో రేపట్నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఉర్దూ విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు.

ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల. రంజాన్ నెలలో ముస్లింలు ఉపవాసం ఉంటారు, ప్రార్థనలు చేస్తారు, దానధర్మాలు చేస్తారు. ఈ నెలలో ఖురాన్ అవతరించిందని ముస్లింలు నమ్ముతారు.

**రంజాన్ నెల ప్రాముఖ్యత**

**ఉపవాసం (రోజా)**

రంజాన్ నెలలో సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు తీసుకోకుండా ఉపవాసం ఉంటారు. ఉపవాసం స్వీయ నియంత్రణ, ఓర్పు, దేవుని పట్ల భక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది పేదవారి ఆకలి బాధను అర్థం చేసుకోవడానికి, వారి పట్ల కరుణ చూపడానికి సహాయపడుతుంది.

**నమాజ్ ప్రార్థనలు**

రంజాన్ నెలలో ముస్లింలు ఎక్కువ సమయం ప్రార్థనలు చేస్తారు. ఖురాన్ పఠనం, తరావీహ్ వంటి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఇవి దేవునితో అనుబంధాన్ని పెంచుకోవడానికి, ఆధ్యాత్మికంగా బలపడటానికి సహాయపడతాయి.

**దానధర్మాలు (జకాత్)**


రంజాన్ నెలలో పేదవారికి, అవసరమైన వారికి దానధర్మాలు చేయడం చాలా ముఖ్యం. జకాత్ అనేది ఇస్లాంలోని ఐదు మూలస్తంభాలలో ఒకటి. ఇది సమాజంలో పేదరికాన్ని తగ్గించడానికి, సమానత్వాన్ని పెంపొందించడానికి సహాయ పడుతుంది.

**ఖురాన్ అవతరణ**

ఖురాన్ ఈ నెలలోనే అవతరించిందని ముస్లింలు నమ్ముతారు. ఈ నెలలో ఖురాన్ పఠనం, అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు. ఖురాన్ మానవాళికి మార్గదర్శకంగా భావిస్తారు.

**దానధర్మాలు ఎందుకు చేస్తారు**

దానధర్మాలు చేయడం ద్వారా పేదవారికి సహాయం చేయవచ్చు. ఇది సమాజంలో పేదరికాన్నితగ్గించడానికి సహాయపడుతుంది. దానం చేయడం ద్వారా దేవుని అనుగ్రహం పొందవచ్చు. ఇది సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది. రంజాన్ నెల ముస్లింలకు ఆధ్యాత్మికంగా చాలా ముఖ్యమైనది. ఇది స్వీయ నియంత్రణ, దాతృత్వం, దేవుని పట్ల భక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది.



# సాంకేతిక ప్రతిభను కనబర్చిన గురునానక్ విద్యార్థులు

- ఉత్తరప్రదేశ్ నిర్వహించిన ఈ పోటీల్లో గురునానక్
- జాతీయ గోకార్ట్ డిజైన్ ఛాలెంజ్ లో రన్నరప్
- గురునానక్ చైర్మన్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా:** ఈవీ గో కార్ట్ డిజైన్ ఛాలెంజ్ లో మెరిసిన గురునానక్ విద్య సంస్థల ఇంజనీరింగ్ విద్యార్థులు. ఉత్తరప్రదేశ్ లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 12వ జాతీయ గోకార్ట్ డిజైన్ ఛాలెంజ్ లో ఎలక్ట్రిక్ వెహికల్ (ఎలక్ట్రిక్ వెహికల్స్) విభాగంలో రన్నరప్ స్థానాన్ని సాధించడం ద్వారా గురునానక్ విద్యాసంస్థల మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు మరోసారి తమ సాంకేతిక నైపుణ్యాన్ని, వినూత్న ప్రతిభను ప్రదర్శించారు. కోయంబత్తూరులోని కారీ మోటార్ స్పీడ్ వేలో ఐఎస్ ఈ మోటార్ స్పోర్ట్స్, ఉత్తరప్రదేశ్ నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 80 ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలలు పాల్గొనగా, కోయంబత్తూరులోని కుమారగురు కాలేజ్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఈజీ రేసింగ్ టీమ్ విజేతగా నిలిచింది.

**సాంకేతిక లక్షణాలు:** ఈవీ గోకార్ట్ హైపెర్ఫార్మెన్స్ మోటార్ కంట్రోలర్ ను కలిగి ఉంది, ఇది 4.8 కిలోవాట్ల డిశ్చార్జ్ శక్తిని అందిస్తుంది, ఇది 64V మరియు 75Ah సామర్థ్యంతో అధునాతన లిథియంఅయాన్ బ్యాటరీ ప్యాక్ (BMS Model - JKB1A24515P)తో పనిచేస్తుంది. ఈ కాన్ఫిగరేషన్ సరైన సామర్థ్యం, వేగం మరియు చురుకుదనాన్ని నిర్ధారించింది. 32వీ, 15 ఏహెచ్ లను అందించే 100 సెల్స్ ను సమాంతరంగా కనెక్ట్ చేసిన 100 సెల్స్ ను (LFIC6908) ఎంపిక చేసింది. డిజైన్ చేసిన విధంగా, ఈవి గోకార్ట్ గంటకు సుమారు 100 కిలోమీటర్ల గరిష్ట వేగంతో సాధించింది, ఈ వాహనం ఛార్జ్ కు 90100 కిలోమీటర్ల ఆకట్టుకునే పరిధిని అందిస్తుంది మరియు కేవలం 5 గంటల్లో పూర్తిగా రీఛార్జ్ చేయవచ్చు, ఇది ట్రాక్ పై అసాధారణ ఓర్పు మరియు యుక్తిని ప్రదర్శిస్తుంది. వాహనం యొక్క తేలికైన (128 కిలోలు) నిర్మాణం, అత్యాధునిక మెటీరియల్స్ మరియు అధునాతన పునరుత్పత్తి బ్రేకింగ్ వ్యవస్థ పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహిస్తూ గణనీయమైన వేగాన్ని అందించాయి. విద్యార్థుల అంకితభావం, చాతుర్యం, ఇన్నోవేషన్ ఆధారిత విద్యకు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యానికి ఈ అసాధారణ విజయం నిదర్శనం. గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ విశ్వవిద్యాలయం కులపతి సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, గురు నానక్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మరియు గురునానక్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్. హెచ్. ఎస్. సైనీ, డైరెక్టర్ డాక్టర్. సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ డాక్టర్. కె వెంకటరావు, డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్ఢీ, డాక్టర్న్ పి పార్థసారధి, జాయింట్ డైరెక్టర్, డీన్ అకడమిక్స్ డాక్టర్. ఎస్.పి. యాదవ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్. బి. విజయకుమార్ తదితరులు జాతీయ వేదికపై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విజేతలను అభినందించడంతో పాటు విద్యార్థుల అసాధారణ విజయాల పట్ల తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ వారికి పారితోషకాలను అందచేశారు.

## ప్రతీ విద్యార్థి లక్ష్య సాధన కోసం కృషి చేయాలి : కలెక్టర్ దివాకర



**ములుగు, మహా :** ప్రతీ విద్యార్థి లక్ష్యాలను ఏర్పర్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేయాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిగమించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్లో ట్రాన్స్ఫాం స్కూల్స్, క్వాల్కాం ఆధ్వర్యంలో విద్యాశాఖ సమన్వయంతో జిల్లాలోని 6మండలాలలోగల 20పాఠశాలల్లో 10వతరగతి చదువుతున్న బాలబాలికలకు కెరీర్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పాల్గొని బాలబాలికలకు ఉన్నంత చదువు, కెరీర్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, జీవితంలో ఎదగాలంటే కమిట్మెంట్, కాన్ఫిడెన్స్, ఫ్లెక్సిబిలిటీ లాంటి మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని, ప్రతీ విద్యార్థి లక్ష్యాలను ఏర్పర్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగమించి సమాజం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ఫాం స్కూల్స్ ప్రతినిధులు నేహా రానా, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్, మహా;** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ నానమ్మ కందిమల్ల మల్లమ్మ 110 వయసు పైబడిన వృద్ధురాలు ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు శనివారం దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కందిమల్ల మల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, బిజెపి నాయకులు కోమాకుల నాగరాజు, భాస్కర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు బుట్టి రాములు ఆకస్మిక మృతి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా:** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుట్టి రాములు ముదిరాజ్ తీవ్రమైన గుండెపోటుతో మరణించారు. శనివారం తెల్లవారుజామున తన నివాసంలో నిద్రిస్తుండగా తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్వగ్రామం ఎలిమినేడుకు చెందిన రాములు ఆ గ్రామ ఎంపిటిసిగా కూడా సేవలందించారు. ఆయన ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రాములు భార్య బుట్టి యాదమ్మ కూడా ఎలిమినేడు గ్రామ సర్పంచ్ గా భాధ్యతలు నిర్వహించారు. సిపియం పార్టీలో అనేక సంవత్సరాలపాటు పనిచేసిన రాములు మంచిరెడ్డి కుటుంబంతో గల సాన్నిహిత్యంతో బిఆర్ఎస్ పార్టీలో చేరి క్రియాశీలకంగా పనిచేశారు. ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన కుల పెద్దగా ఆయన సంఘం కార్యకలాపాలలో కూడా చురుకుగా పాల్గొనేవారు. రాములు ఆకస్మిక మరణంతో కలత చెందిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వెంటనే గ్రామానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సౌమ్యుడుగా ప్రజలలో పనిచేసిన రాములు మృతి పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపిపి కృపేష్, వైస్ ఎంపిపి ప్రతాప్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి



**ములుగు, మహా :** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వరంగల్ ఆర్జేడీ ఎస్ఈ సత్యానారాయణ రెడ్డి సూచించారు. శనివారం ములుగులో డీఈవో జి.పాణిని అధ్యక్షతన ఎంఈవోలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ సత్యానారాయణ రెడ్డి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో విద్యార్థులకు చేరేందుకు ప్రధానోపధ్యాయులు కీలకపాత్ర పోషించాలన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ఏబీసీ గ్రూపులుగా చేసి ఉత్తమ ఫలితాల సాధనకు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. డేటా క్యాప్చర్, ఆతెంటికేషన్ ఫామ్ లో ప్రధానోపాధ్యాయులు యుడైస్ ప్లేస్ యందు సరైన సమాచారం నింపినట్లైతే కావలసిన అవసరాలను ప్రభుత్వం గుర్తించి నిధులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. పాఠశాలలో అన్ని రికార్డులు విధిగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు ప్రతీరోజు ఎంతమంది మధ్యాహ్న భోజనం తీసుకున్నారనేది ఉదయం 11గంటల లోగా యాప్ లో అప్డేట్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థికి అపార్ ఐడి జనరేట్ చేయాలని సూచించారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని, ప్రీఫైనల్ పరీక్షలలో ఈసారి రెండు పరీక్షలకు ఓఎంఆర్ షీట్ కూడా అందజేయబడుతుందని, దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి ఈ.సూర్యనారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, రమాదేవి, గుల్లపల్లి సాంబయ్య, సైకం శ్రీనివాస్ రెడ్డి, ఏసీజీఈ అప్పని జయదేవ్, జిల్లాలోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సినీ గాయకుడిని సన్మానించిన గందె నవీన్



**వరంగల్, మహా;** తన మధురమైన గాత్రంతో కుర్రకారులను ఉర్రూతలూగిస్తున్న సినీ గాయకుడు ప్రముఖ సింగర్ కాసర్ల శ్యామ్ ను స్నేహశీలి బిజెపి సీనియర్ నాయకులు లయన్ గందె నవీన్ కుమార్ ఘనంగా సత్కరించారు. తేదీ 632025 న్యూయార్క్ లో జరగనున్న తెలంగాణ తెలుగు అసోసియేషన్ ఎన్ వై టి టి ఏ కార్యక్రమానికి వెళ్తున్న శ్యామ్ శనివారం వరంగల్ కు విచ్చేసిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పోతన ఆధ్వర్యంలో ఆయనకు గజమాల వేసి పట్టు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి గిరిధర్, డాక్టర్ లయన్ ఆడేపు రవీందర్. రత్నాకర్, జనగం రాము, వేణుగోపాల్. గోపి తోపాటు లయన్స్ క్లబ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ ఆర్ సదస్సుకు మేయర్, కమిషనర్ బల్దియా అధికారులు



**వరంగల్, మహా;** రాజస్థాన్ రాజధాని పింక్ సిటీ జైపూర్ లో మార్చి 2 5 వరకు జరుగనున్న 12 వ రీజినల్ ఆర్ ఆర్ ఆర్, సామాచార్ ఫోరమ్ జాతీయ సదస్సులో పాల్గొనేందుకు గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ అధికారులకు అరుదైన అవకాశం దక్కింది. తెలంగాణ రాష్ట్రంలో కేవలం వరంగల్ నగరానికి అవకాశం దక్కిన తరుణం లో మేయర్ కమిషనర్ తో పాటు సి ఏం హెచ్ ఓ హైదరాబాద్ నుంచి సీడీఎంఏ ఈ సదస్సులో పాల్గొనున్నారు. నగర మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలు జాతీయ సదస్సుకు హాజరు కావాలని సమాచారం అందిన నేపథ్యంలో జీ డబ్ల్యూ ఏం సి పరిధిలో గల 66 డివిజన్ ల వ్యాప్తం గా అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు, చెత్త శుద్దీకరణ, స్వచ్ఛ తోపాటు గ్రేటర్ వరంగల్ లో చేపట్టిన పలు కార్యక్రమాల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించనున్నట్లు అధికారులు తెలిపారు.

## అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్ష సమావేశం

- ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు చేయాలి
- ఎస్సీ, ఎస్టీలకు రెవెన్యూ, పోలీసు అధికారులు అండగా ఉండాలి
- ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య






**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా :** రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. శనివారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డిసిపిలు శ్రీనివాస్, సునీతల ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్.సి.,ఎస్.టి అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో ల్యాండ్ మరియు అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్.సి.,ఎస్.టి అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నెల రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, సీ.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. అధికారులు ఎస్.సి.,ఎస్.టి గురుకుల పాఠశాలలను వసతి గృహాలను తరచు తనిఖీలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్.సి.,ఎస్.టిలకు వేధింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు కమిషన్ తరపున తీసుకున్నట్టు తెలిపారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్.సి.,ఎస్.టిలకు సంబంధించిన అన్ని రకాల కేసులను మార్చి నెలాఖరు లోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రతి నెల రోజులకు ఒకసారి ఎస్.సి.,ఎస్.టి సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీలకు, ఎస్సీ కమిషన్ చైర్మన్ సూచించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ భూమి సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీ చేయించి ఎస్.సి.,ఎస్.టి లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్.సి.,ఎస్.టిల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వసతి గృహాల సమస్యల కోసం పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ కు వివరించారు. జిల్లాలో ఉన్న సమస్యలు 31 మార్చి లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, జిల్లా శంకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామారావ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామావేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బయో మిథనైజేషన్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచండి



**వరంగల్, మహా;** బయో మిథనైజేషన్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్వహించబడుతున్న బయో మిథనైజేషన్ ప్లాంట్ ను కమిషనర్ శనివారం ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్లాంట్ సామర్థ్యం ఎంత? ప్రతి రోజూ గ్యాస్ ఉత్పత్తి కి ఎంత తడి చెత్త వినియోగిస్తున్నారు? గ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ఎలా చేస్తారు? తదితర వివరాలను కమిషనర్ అధికారులను అడిగిన ప్రశ్నలకు ఏం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ వివరణ ఇస్తూ ప్రతి రోజూ కుళ్లిపోయిన కూరగాయలు తదితర 2 టన్నుల తడి చెత్త ను విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించడం జరుగుతుందని బయో మిథనైజేషన్ ప్రక్రియ లో భాగం గా తడి చెత్త ద్వారా ముందుగా బయో గ్యాస్ ను ఉత్పత్తి చేయడం జరుగుతుందని అనంతరం 24 కే వి సామర్థ్యం గల జనరేటర్ ను ఉపయోగించి బయో గ్యాస్ ను విద్యుత్ గా మార్చడం (కన్వర్ట్) జరుగుతుందని ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను ప్రధాన కార్యాలయ ఆవరణ లోగల మొదటి అంతస్తులో గల ఛాంబర్ లకు ఇట్టి విద్యుత్ ను వినియోగిస్తూ విద్యుత్ ను ఆదా చేయడం తో పాటు బొగ్గు పులుసు వా యువు (కార్బన్ డై ఆక్సైడ్) వాతావరణం లో చేరకుండా కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఇట్టి ప్లాంట్ నిర్వహణను కొనసాగిస్తూ ఎలాంటి రిపేర్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం తో పాటు యంత్రాలకు మరమత్తులకు గురి ఐతే వెంటనే పూర్తి చేయించి ప్లాంట్ పని చేసేలా చూడాలని శానిటేషన్ ఎలక్ట్రికల్ విభాగాల అధికారులు సమన్వయం తో పని చేస్తూ ప్లాంట్ నిర్వహణ నిరంతరం కొనసాగేలా చూడాలని అన్నారు. ఎం హెచ్ ఓ డా రాజేష్ , శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏ ఈ సంతోష్ , శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, తదితరులు, పాల్గొన్నారు.


## చింత చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి



**మోత్కూర్, మహా :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో శనివారం విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు ఒ వ్యక్తి చెట్టు పైనుండి పడి మరణించిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మూటకొండూరు మండలం (ఆర్/ఓ శాకంపల్లి) గ్రామం వర్టూరు, చెందిన ఎర్రుల వెంకటేష్ (55) తన కూతురింటికి ఇంటికి మూడు రోజుల క్రింద వచ్చాడు. శనివారం తన కూతురు ఇంటి సమీపంలోని చింత చెట్టు మీదికి ఎక్కిన వెంకటేష్ ప్రమాదవశాత్తు పట్టు తప్పి, క్రిందపడి, తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు అతడిని గమనించి సకల ప్రయత్నాలు చేసినప్పటికీ, స్పాట్ లోనే మరణించినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ ప్రమాదంలో వెంకటేష్ మరణించడంతో మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, పంచనామ నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై డి నాగరాజు తెలిపారు.

## ఓరుగల్లు కు వరం మామునూరు ఎయిర్ పోర్టు

### ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి



**వరంగల్, మహా;** మామునూరు ఎర్పోర్ట్ రాకతో జిల్లా ప్రజలకు మరింత అభివృద్ధి, ఉపాధి లభించనుంది. మామునూర్ ఎయిర్ పోర్టు రాకకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి, కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్ట్ నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. హైదరాబాదు తో పాటు వరంగల్ నగరాన్ని కూడా ఉన్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దడం కోసం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సారధ్యంలో విస్తృతంగా కృషి చేస్తుంది. వరంగల్ నగరానికి స్మార్ట్ సిటీ, అమృత స్కీం, హృదయ్ పథకం వంటివి ప్రకటించి వాటికి నిధులు కేటాయించి వాటితో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది. గత ప్రభుత్వం కొన్ని అడ్డంకులు సృష్టించడంతో జరగాల్సిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో రెండవ రాజధానిగా వరంగల్ నగరాన్ని తీర్చిదిద్దడం కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీని విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ను ఒప్పించి అభివృద్ధికి బాటలు వేసేందుకు కృషి చేసిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ లకు జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి

■ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**హనుమకొండ, మహా;** న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులకు న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు ఏ. ఎస్పీ , ఏసిపి లు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్. ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ , డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతుల పై పోలీస్ కమిషనర్ అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్థులను పట్టుకోవాలని బెయిల్ పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టులో హాజరు పర్చాలని, నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని, అధికారులు భూ..తగాదాల్లో తలదూర్చవద్దని, రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. త్వరలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహించబడుతాయని అందుచేత విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ఇదే సమయంలో మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ ల పై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సీపీ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు, షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్ర నాయక్, ఏ. ఎస్పీ చేతన్, మనన్ భట్ తో పాటు ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్. ఐలు పాల్గోన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మార్చ్ 5 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు**
**జిల్లాలోని పలు శాఖల అధికారులకు ఆదేశాలు**

■ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
■ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు
■ పరీక్షలు జరిగే ప్రదేశాలలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలి
■ జిల్లాలో 185 ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు,
■ ఇంటర్ మొదటి, రెండవ వార్షిక పరీక్షలకు 1,47,211 మంది విద్యార్థులు
■ పది వార్షిక పరీక్షలకు 51794 మంది విద్యార్థులు, 249 పరీక్ష కేంద్రాలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా:** జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం లోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చ్ 5 నుండి మార్చ్ 25 వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసేన రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు తీసుకున్న శిక్షణను అనుసరించి ఎలాంటి పొరపాట్లు జరుగకుండా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించబోకూడదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూ సి వే యా ల న్నా రు . పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యాంగా కేంద్రాలలో నిరంతర విద్యుత్ , తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. అవసరమైన చోట ఏఎన్ఎమలను కూడా నియమించాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులకు సూచించారు . పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీం పట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్, పోలీస్, పోస్టల్, ఆర్టీసీ, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ బొమ్మల బస్తిలో విస్తృతంగా పర్యటించిన బన్నాల

**ఉప్పల్,మహా :** ఉప్పల్ డివిజన్ చిల్కానగర్,బీరప్ప గడ్డ బొమ్మల బస్తీలో విస్తృతంగా పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,బస్తివాసులు బస్తీలలోనీ డ్రైనేజీ లైన్ మరియు సిసి రోడ్డు వేయాల్సిందిగా కోరడం జరిగింది, బస్తీలోనీ అమ్మవారి ఆలయాన్ని కూడా పునర్నిర్మానం చేయాల్సిందిగా కోరిన వెంటనే ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ వెంటనే నూతన సీసీ రోడ్డుకు మరియు సీవరేజ్ పైప్ లైన్ కొరకు నూతన ప్రతిపాదనలు పంపించి కార్పొరేటర్ మరియు ఎమ్మెల్యే ద్వారా సాంక్షన్ చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఎలక్షన్ లలో ఇచ్చిన మాట ప్రకారంగా కొత్త నల్ల పోచమ్మ గుడికి కావలసిన మెటీరియల్ అంతా పంపుతానని



వీలైనంత తొందరలో కొత్త ఆలయాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సహకారంతో నిర్మించుకుందామని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో జగన్ ,సురేష్,జంగయ్య,కృష్ణ,రవి,సత్యమ్మ ,నరసమ్మ,కలమ్మ,ఎల్లమ్మ, ఇజ్జమ్మ, చంద్రకళ, పల్లవి, బస్తివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షులుగా "డాక్టర్.కే అశోక్ కుమార్"

**ఉప్పల్,మహా:** "వైద్యో నారాయణ హరి" అని పెద్దలు చెప్పినట్లు ఎంతోమంది పేద,మధ్య తరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ.. ప్రజల అశేష ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ జనరల్ కేర్,క్రిటికల్ కేర్ వైద్యులు,అపెక్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె అశోక్ కుమార్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎస్వీఎం హోటల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ సహకారంతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ శ్రీధర్ కస్తూరి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి,ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు




డాక్టర్ ద్వారకానాథ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి అశోక్,రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి దయాల్ సింగ్, ఐఎంఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీనివాస్ పాల్గొని ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వేగంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన జరగాలి

■ బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, మహా;** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా జరగాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధిలో కొనసాగుతున్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన తీరును కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయి లో తనిఖీ చేసి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పరిధి 40 వ డివిజన్ ఉర్సు ప్రగతి నగర్ కాలనీ 43 వ డివిజన్ తో పాటు దూపకుంట నక్కల పల్లి లో కొనసాగుతున్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ఆప్ ద్వారా కొనసాగుతున్న నమోదు తీరును కమిషనర్ పరిశీలించి మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ కు అర్హత పొందిన 150 మంది దరఖాస్తు దారులకు ప్రతి రోజు ఫోన్ ద్వారా సమాచారం అందజేసి ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియలో పాల్గొనాలని తెలియజేయడం తో పాటు జూనియర్ అసిస్టెంట్ లు రోజు 30 మంది దరఖాస్తులను పరిశీలించి ఆప్ ద్వారా సమాచారాన్ని నమోదు చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి యెర్షాద్, టి పి ఎస్ లు అనిల్, నవీన్, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి ఆలయ ఆదాయం రూ.66 లక్షలు

**వరంగల్, మహా ;** ఓరుగల్లు ఆరాధ్య దేవత వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేశస్థానం ఆదాయం రూ.66 లక్షలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణం లో హుండీల లెక్కిపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో విదేశీ కరెన్సీ కూడా అభించినట్లు పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ అధికారి ప్రసాద్ పర్యవేక్షించగా ప్రధానార్చకులు భద్రకాళి శేషు, 90 మంది శ్రీ లక్ష్మీ



వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, 60 మంది శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

### నాగోల్ సుప్రజ హాస్పిటల్లో ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు

**ఎల్బీనగర్,మహా :** ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించినట్లు ఇందులో ఇద్దరు ఆడ శిశువులు కాగా ఒకరు మగ శిశువు అన్ని తల్లి పిల్లలు అందరూ క్షేమంగా ఉన్నారని నాగోల్ సుప్రజా హాస్పిటల్ ఎండీ విజయకుమార్, ఏజిఎం మైముద్,ఏజిఎం మాధవరెడ్డిలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం మండలం షేర్ గూడకు చెందిన నారకోటి రమేష్‌భవాని భార్యభర్తలు. శుక్రవారం భవాని డెలవరీ కోసం నాగోల్ లోని సుప్రజా హాస్పిటల్ అడ్మిట్ అయింది. హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీజ, లక్ష్మారెడ్డి, పీడియాట్రిషన్ డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో కానుపు (డెలివరీ) చేశారు. ఇందులో ముగ్గురు శిశువులు జన్మించారు.ముగ్గురు పిల్లలు కూడా ఆరోగ్యంగా 1.5, కేజీలు బరువు ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.ముగ్గురు పిల్లలను చూసి ఆ పేరెంట్స్ బంధువులు హ్యాపీగా ఫీల్ అయ్యారు.

# మెగా జాబ్ మేళాకు తరలివచ్చిన యువత

■ జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక వరం
■ జాబ్ మేళాను యువత అందిపుచ్చుకోవాలి
■ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బొంగ్లూర్ సమీపంలోని ప్రమీద గార్డెన్ లో యువతి యువకులకు ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డితో కలిసి, స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... టాస్క్ ద్వారా 30 కంపెనీలలో 4వేల పైచిలుకు ఉద్యోగ అవకాశలు కల్పించడం అభినందనియమని అన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని తెలిపారు. తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మసీటి ప్రాంతంలో 4TH సిటీ ఏర్పాటు కోసం కంకణ బద్ధులై పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి అవకాశలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక యువకులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రైవేట్ యాజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఎంపితో కలిసి ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి అందించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



మాట్లాడుతూ...ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. నియోజకవర్గ యువత కోసం 30 కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం, కృషి చేసిన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిని ఎంపీ అభినందించారు. కుటుంబంలో ఒక ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం ఆనందంగా ఉంటుంది. ఆ ఉద్యోగం పొందినవారు ఇతరులపై ఆధారపడకుండా చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగుల కోసం స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతీ యువకులకు వృత్తి నైపుణ్య విద్యను అందించి ఉద్యోగ అవకాశాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, నాయకులు, కార్యకర్తలు యువత యువకులు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**ఉప్పల్,మహా :** జాతీయ సైన్స్ దినోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉప్పల్లో సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28, 2025 పురస్కరించుకుని కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.అందులో భాగంగా విద్యార్తులకు క్విజ్ మరియు సైన్స్ రంగోలి జిజ్ఞాస ప్రాజెక్టులు వివిధ విభాగాలలో పిల్లలు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శింప చేసి అందులో ఉన్నత స్థాయి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ గారు ఉత్తీర్ణత సాధించిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి, ద్వితీయ మరియు




తృతీయ బహుమతులు నగదు బహుమతులు మరియు వారి భవిష్యత్తుకు బాటలు వేసే పోటీ పరీక్షలకు సంభందించిన పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. రవి ప్రసాద్, ఈ కార్యక్రమానికి ముఖ్య కన్వీనర్ బౌతిక శాస్త్ర విభాగాధిపతి డా. శ్రీనివాస్ రావు , అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీమతి. గీతా మేడం, కంప్యూటర్ విభాగం డా. యమున మేడం, రాజనీతి శాస్త్ర విభాగం డా. రాజశ్రీ మేడం, డా. తిరుపతయ్య, సత్యనారాయణ, విజయ్ కుమార్ అధ్యాపకులు అందరూ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మా ప్లాట్లను ఆక్రమిస్తుండ్రు

■ మా ఇంటి జాగలో నిర్మించి నిర్మాణాలను కూల్చారు
■ ఈ స్థలాలు మావే న్యాయం జరిగే వరకు పోరాడుతాం
■ కాయకష్టం చేసిన కొనుగోలు చేశాం: బాధితుల ఆందోళన

**అబ్దుల్లాపూర్మెట్, మహా :** మా ప్లాట్లను కొంత మంది అక్రమంగా కబ్జాచేసి ఆక్రమిస్తున్నారని బాధితులు ఆందోళన దిగారు.ఈ ఘటన రంగారెడ్డి జిల్లా కుంట్లూరు గ్రామ రెవెన్యూ (సర్వే నెంబర్ 278/3/4/5) 12 ఎకరాల భూమిలో 2002 సంవత్సరంలో జీపీ లే అవుట్ చేశారు. ఆ సమయంలో ఈ లే అవుట్ క్రయ విక్రయాలు జరిగాయి. 2023లో మరి కొందరు ప్లాట్లను కొనుగోలు చేశారు.ఈ ప్లాట్లకు సంబంధించిన ఏ ప్లాటు..ఆ ప్లాటుకు కడీలు పాతుకున్నారు. ఇందులో 15 మంది 15 వరకు కబ్జా చేయాలని కొంతమంది చూస్తున్నారని బాదితులు తెలిపారు. ఇదీ ఇలా ఉండగా కుంట్లూరు గ్రామానికి చెందిన చామ ప్రతాప్ రెడ్డి, ఆయన కుమారులు మా పక్క సర్వే నెంబర్ 62 లో భూమిని 2011లో కొనుగోలు చేసినట్లు సమాచారం వారు కొనుగోలు చేసిన ల్యాండ్ విస్తీర్ణం 1.8 ఎకరాలు మాత్రమే.. కానీ



ఇప్పుడు వారు చేయించిన సర్వే 1.19 ఎకరాలు ఎలా ఉంటుందని చూపిస్తున్నారు 11 గుంటలు భూమి ఎలా పెరిగిందని బాధితులు ప్రశ్నిస్తున్నారు. వీరు సర్వే చేయించినప్పుడు పక్క భూమి యజమానులకు నోటీసులు ఇవ్వాలి కదా ఎందుకు ఇవ్వలేదన్నారు. పక్కనే మా ప్లాట్లు ఉంటాయి.. మా ప్లాట్లను కబ్జా చేసి ఆక్రమించాలని చూస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు.బాధితులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ... నా ప్లాట్లో నిర్మాణ పనులు చేపట్టాను.. చామ ప్రతాప్ రెడ్డి కొడుకులు, మరి కొంత మంది వచ్చి ఆ నిర్మాణాలు దౌర్జన్యంగా కూల్చివేశారు. ఇదీ ఎక్కడి న్యాయమని ప్రశ్నించాడు.మా ప్లాట్లను కొనుగోలు చేసి ఏండ్లు గడిచాయని అన్నారు. ఇప్పుడు మీ ప్లాట్ల స్థలం సర్వే నెంబర్ 62లోకి వస్తుందంటూ... దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతం 2002లో లే అవుట్ చేసినప్పుడు 62 సర్వే నెంబర్ చెందిన భూ యజమాని ఉంటాడుగా... ఆ సమయంలో వారికి తెలియదా..? ప్రతాప్రెడ్డి కుటుంబ సభ్యులు కొనుగోలు చేశాక.. 62 సర్వే నెంబర్లో మా ప్లాట్లు ఎలా మారుతాయి? ఉద్దేశపూర్వకంగా మా ప్లాట్ల మీద కన్నెసి కబ్జా చేస్తున్నారన్నారు. ప్లాట్లను కాయకష్టం చేసిన కొనుగోలు చేశాం. అవసరమైతే న్యాయ పోరాటానికైనా సిద్ధమేనాని బాధితులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో రవి, గిరిష్ కల్ప, పాండురంగ, నవీన్, నందు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనిది



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఎస్సీ రిజర్వేషన్ల సాధనకై 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం పోరాటంలో అనేకమంది అమరులు పరోక్షంగా ప్రత్యక్షంగా నేలకొరిగారు వారిని స్మరించుకోవడానికి మార్చి 1వ తేదీన మాదిగ అమరుల దినోత్సవం సందర్భంగా మోత్కూర్ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు ఈ సందర్భంలో ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమ సీనియర్ నాయకులు గౌరవ శ్రీ కొంపెల్లి భాస్కర్, ఆదేశానుసారంగా,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, బందెల శ్రీను, మోత్కూర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు

## పాస్‌పోర్ట్ కావాలంటే ఆ పత్రం కావాల్సిందేనా?

### అసలు నిబంధనలు ఏంటంటే?



జనన మరణాల నమోదు చట్టం, 2023 ప్రకారం అక్టోబర్ 1, 2023 తర్వాత జన్మించిన పౌరులందరూ ఇప్పుడు పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు జనన తేదీకి రుజువుగా వారి జనన ధృవీకరణ పత్రాన్ని కచ్చితంగా జతచేయాల్సి ఉంటుంది. అయితే ఈ కటాఫ్ తేదీకి ముందు జన్మించిన వారు ఏయే పత్రాలు జనన ధ్రువీకరణ పత్రంగా సమర్పించాలో? కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఇలాంటి అనుమానాలకు చెక్ పెడుతూ ప్రభుత్వం ఇటీవల ఓ గెజిట్‌ను విడుదల చేసింది. పాస్‌పోర్ట్ సవరణ నియమాలు-2025 ప్రకారం జనన రుజువుగా ప్రత్యామ్నాయ పత్రాలను సమర్పించవచ్చు.

**ఆ పత్రాలు ఇవే**

- పాఠశాలలు జారీ చేసే టీసీతో పాటు మెట్రిక్యులేషన్ సర్టిఫికేట్ సమర్పించవచ్చు.
- పాన్ కార్డు
- ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో సర్వీస్ రికార్డ్ లేదా పే పెన్షన్ ఆర్డర్
- డ్రైవింగ్ లైసెన్స్
- ఓటు గుర్తింపు కార్డు
- ఎల్ఐసీ లేదా ప్రభుత్వ సంస్థలు జారీ చేసిన పాలసీ బాండ్.
- గతంలో కూడా, జనన ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా సమర్పించడానికి కటాఫ్ తేదీని నిర్ణయించారు . దాన్ని జనవరి 26, 1989గా పేర్కొన్నారు. అయితే 2016లో ఈ నిబంధనను తొలగించారు. దరఖాస్తుదారులందరూ తమ పాస్‌పోర్ట్ దరఖాస్తుతో పైన జాబితా చేయబడిన పత్రాలలో దేనినైనా జనన రుజువుగా జతచేయడానికి వీలుగా పాస్‌పోర్ట్ నియమాలు సవరించారు.



# ఇప్పటి వరకు విమానం ఎక్కలేదా..

## జస్ట్ రూ. 1385కే ఫ్లైట్ టికెట్.. ఈ బంపర్ ఆఫర్ మిస్సవ్వకండి..

టాటా గ్రూప్ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక ఆఫర్‌ను ప్రారంభించింది. ఈ ఆఫర్‌లో, మీరు కేవలం రూ. 1,535కే ఎక్స్‌ప్రెస్ వాల్యూ ఛార్జీతో ప్రయాణించవచ్చు. చెక్‌ఇన్ బ్యాగులు లేని వారికి, ఎక్స్‌ప్రెస్ లైట్ ధర రూ.1,385 నుండి ప్రారంభమవుతుంది. ఈ అద్భుతమైన ఆఫర్ ను ఎయిర్ ఇండియా 'పేడే సేల్' పేరుతో తీసుకొచ్చింది. దీని ద్వారా మీరు తక్కువ ధరకు టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. ఈ ఆఫర్ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వెబ్ సైట్లో మాత్రమే అందుబాటులో ఉంది. మీరు మార్చి 2, 2025 వరకు టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. మీరు 19 సెప్టెంబర్ 2025 వరకు ప్రయాణించవచ్చు. ఈ ఆఫర్ తక్కువ సమయం మాత్రమే ఉంటుంది. కాబట్టి ఇప్పుడే వినియోగించుకోండి. ఈ ఆఫర్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకోండి.

**ఎక్స్ ట్రా చార్జెస్ కూడా లేవు..**

ఈ ప్రత్యేక ఆఫర్ కింద, ప్రయాణీకులు ఎక్స్‌ప్రెస్ లైట్ ఛార్జీలో అనేక గొప్ప ప్రయోజనాలను పొందొచ్చు. బుకింగ్ కోసం మీరు ఎటువంటి అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. దీనితో పాటు, మీరు 3 కిలోల అదనపు క్యాబిన్ బ్యాగేజీని కూడా ఉచితంగా తీసుకెళ్లొచ్చు. చెక్ ఇన్ బ్యాగేజీ ధరలు కూడా తక్కువే. దేశీయ విమానాల్లో 15 కిలోల లగేజీ కేవలం 1,000 రూపాయలకే అందుబాటులో ఉంటుంది.

**వారికి అదనపు ప్రయోజనాలు..**

దీనితో పాటు, టాటా న్యూపాస్ సభ్యులు ఈ ఆఫర్ నుండి మరిన్ని ప్రయోజనాలను పొందుతారు. వారు బిజినెస్ క్లాస్ సీట్ అప్‌గ్రేడ్‌లపై ప్రత్యేక తగ్గింపులు, గౌర్మైర్ హాట్ మీల్స్, సీట్ సెలక్షన్ , ఎక్స్‌ప్రెస్ అహెడ్ ప్రాధాన్యతా సేవపై 25శాతం వరకు తగ్గింపును కూడా పొందుతారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన కొత్త 33 బోయింగ్ 737 8 విమానంలో బిజినెస్ క్లాస్ సీట్లను కూడా అందిస్తోంది.

**మరిన్ని డిస్కౌంట్ ఆఫర్స్..**

దీనితో పాటు, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, వైద్యులు, నర్సులు, సాయుధ దళాల సిబ్బంది మరియు వారి కుటుంబాలకు ప్రత్యేక తగ్గింపులు మరియు ప్రయోజనాలను కూడా అందిస్తోంది. ఈ ఆఫర్ భారతదేశంలోని ప్రయాణికులకే కాకుండా మధ్య ప్రాచ్యం మరియు ఆగ్నేయాసియాలోని వారికి కూడా వర్తిస్తుంది .

# సెబీ ఛైర్మన్‌గా తుహిన్ కాంత పాండే



**న్యూఢిల్లీ:** ఆర్థిక, రెవెన్యూ కార్యదర్శి తుహిన్ కాంత పాండేను స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న మాధాబి పూరి బచ్ శుక్రవారంతో తన పదవి కాలం ముగియనుండటంతో ఆమె స్థానాన్ని పాండేతో భర్తీ చేసింది. ప్రధాని అధ్యక్షతన అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ సమావేశమై ఈ నియామకానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆయన ఈ పదవిలో మూడేండ్లపాటు కొనసాగనున్నారు.

# ఆర్థిక పునర్జీవనానికి సంకేతం

### 9 శాతం పెరిగిన ఫిబ్రవరి జీఎస్టీ వసూళ్లు..!

ఆర్థిక వృద్ధిరేటు పునరుద్ధరణకు సంకేతంగా దేశీయ వినియోగం పెరగడంతో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఫిబ్రవరి నెల జీఎస్టీ వసూళ్లలో 9.1 శాతం వృద్ధిరేటు నమోదై రూ.1.84 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.35,204 కోట్లు అని శనివారం కేంద్ర ఆర్థికశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (ఐజీఎస్టీ) రూ. 90,870 కోట్లు ఉంటుంది. సెస్ రూపంలో రూ.13,868 కోట్లు వసూలైంది. దేశీయ లావాదేవీల ద్వారా జీఎస్టీ ఆదాయం 10.2 శాతం వృద్ధి చెంది రూ.1.42 లక్షల కోట్లకు చేరుకోగా, విదేశాల నుంచి దిగుమతులు 5.4శాతం పుంజుకుని రూ.41,702 కోట్లుగా నిలిచాయి. 202324 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే గత నెలలో జీఎస్టీ రీఫండ్స్ 17.3శాతం వృద్ధితో రూ.20,889 కోట్లకు చేరాయి. ఫిబ్రవరిలో నికర జీఎస్టీ వసూళ్లు 8.1 శాతం పెరిగి సుమారు రూ. 1.63 లక్షల కోట్ల వద్ద స్థిర పడ్డాయి. గతేడాది (2024) ఫిబ్రవరి స్థూల జీఎస్టీ వసూళ్లు రూ. 1.68 లక్షల కోట్లు, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 1.50 లక్షల కోట్లుగా రికార్డయ్యాయి. గత నెలలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అయినా 2025 జనవరిలో వసూలైన జీఎస్టీ ఆదాయం రూ.1.96 లక్షల కోట్లతో పోలిస్తే గత నెల జీఎస్టీ వసూళ్లు తక్కువే. అంతర్జాతీయ ఆర్థిక సవాళ్లను తట్టుకుని జీఎస్టీ వసూళ్లు పెరగడం దేశీయ ఆర్థిక వృద్ధి పురోభివృద్ధికి సంకేతం అని భావిస్తున్నారు. విదేశాల నుంచి దిగుమతిపై వచ్చే ఐజీఎస్టీతో పోలిస్తే, దేశీయ లావాదేవీలతో వస్తున్న జీఎస్టీ ఆదాయం నికరంగా పెరుగుతున్నది.

# మారుతి సుజుకీ ఆల్టో కే10 లోని అన్ని వేరియంట్స్ లో 6 ఎయిర్‌బ్యాగ్‌లు

మారుతి సుజుకి ఆల్టో K10 ఇప్పుడు ప్రామాణికంగా 6 ఎయిర్‌బ్యాగ్‌లతో అందుబాటులో ఉంటుంది. ఆల్టో K10 ధర రూ. 4.23 లక్షల నుండి రూ. 6.21 లక్షల వరకు ఉంది. రెండు ధరలు ఎక్స్‌షోరూమ్ ధరలు. ఆల్టో K10 లో మారుతి సుజుకీ ఎలాంటి యాంత్రిక లేదా సౌందర్యపరమైన మార్పులు చేయలేదు. 6 ఎయిర్‌బ్యాగ్‌లతో, ఆల్టో K10 ఇప్పుడు మరింత సురక్షితంగా మారింది. బడ్జెట్ ధరలో సురక్షితమైన కారు కావాలనుకునే వారికి ఆల్టో కే 10 ఇప్పుడు మంచి ఎంపిక అవుతుంది. కొత్త మారుతి సుజుకి ఆల్టో K10 లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో పాటు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, రియర్ పార్కింగ్ సెన్సార్లు, యాంటీలాకింగ్ బ్రేకింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ బ్రేక్ డిస్ట్రిబ్యూషన్, త్రీపాయింట్ సీట్‌బెల్ట్ వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఉన్నాయి. మారుతి సుజుకి ఆల్టో K10 ఇంజిన్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఇది ఎప్పటిలాగే 998 cc, త్రీసిలిండర్ నాచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్‌తో



వస్తుంది. ఇది 5,500 ఆర్పీఎం వద్ద 65 బీహెచ్పీ గరిష్ఠ శక్తిని, 3,500 ఆర్పీఎం వద్ద 89 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ లేదా 5స్పీడ్ ఏఎంటీ తో జత చేయబడి ఉంటుంది. మారుతి సుజుకి ఆల్టో కే10 లో సీఎన్జీ మోడల్ కూడా ఉంది. సీఎన్జీ పై పనిచేస్తున్నప్పుడు, గరిష్ఠ శక్తి 5,300 ఆర్పీఎం వద్ద 55 బీహెచ్పీ కు తగ్గుతుంది. 3,400 ఆర్పీఎం వద్ద 82.1 ఎన్ఎం గరిష్ఠ టార్క్ ఉంటుంది. ఇది 5స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో మాత్రమే జత చేయబడి ఉంటుంది. సీఎన్జీలో ఎటువంటి ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ లేదు. మారుతి సుజుకి బ్రెజ్జా ధర పెరిగింది. ప్రారంభ ధర ఇప్పుడు రూ. 8.69 లక్షలు ఎక్స్‌షోరూమ్. ఎల్ఎక్స్ఐ వేరియంట్ ధర రూ. 15,000 పెరిగింది. వీఎక్స్ఐ, జెడ్ఎక్స్ఐ వేరియంట్‌ల ధరలు వరుసగా రూ. 5,500, రూ. 11,500 పెరిగాయి. టాప్‌ఎండ్ మోడల్ జెడ్ఎక్స్ఐ + వేరియంట్ ధర మారలేదు. బ్రెజ్జాలో అనేక సెక్యూరిటీ ఫీచర్లతో అప్ డేట్ చేశారు. ఇందులో కూడా ప్రామాణికంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను అందిస్తున్నారు. అదనంగా, త్రీపాయింట్ ఈఎల్ఆర్ రియర్ సెంటర్ సీట్‌బెల్ట్‌లు, ముందు ప్రయాణీకులకు ఎత్తు సర్దుబాటు చేయగల సీట్‌బెల్ట్‌లు, 60:40 స్ప్లిట్ రియర్ సీట్లు, కప్ హోల్డర్‌లతో రియర్ సెంటర్ ఆర్మ్‌రెస్ట్, రియర్ సీట్లకు సర్దుబాటు చేయగల హెడ్‌రెస్ట్‌లను చేర్చింది. ఈ లక్షణాలు ఇప్పుడు అన్ని మారుతి సుజుకి బ్రెజ్జా వేరియంట్లలో ప్రామాణికంగా ఉంటాయి.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# ట్రంప్, జెలెన్‌స్కీ వాగ్వాదం..

**వాషింగ్టన్ డీసీ:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మధ్య.. వైట్‌హౌజ్‌లో మీడియా ముందే సంభాషణలు జరిగాయి. రష్యాతో యుద్ధం అంశంపై చర్చించుకున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. రష్యాతో సమస్యను దౌత్యపరంగా పరిష్కరించుకోవాలని జేడీ వాన్స్ సూచించారు. ఆ సమయంలో ఎటువంటి దౌత్యం అని జెలెన్‌స్కీ ఎదురు ప్రశ్న వేశారు. 2019 నాటి ఒప్పందం ప్రకారం కాల్పుల విరమణ చేపట్టాలని వాన్స్ సూచించారు. కానీ ఆ ప్రతిపాదనను జెలెన్‌స్కీ తోసిపుచ్చారు. దీంతో ట్రంప్, జెలెన్‌స్కీ మధ్య వాగ్వాదం మొదలైంది. ట్రంప్, జెలెన్‌స్కీ సంభాషణకు చెందిన వీడియో ఇదే. యుద్ధ సమస్యను పరిష్కరించేందుకు రష్యాతో దౌత్యం చేయాలని అమెరికా నేతలు సూచించారు. కానీ జెలెన్‌స్కీ ఆ అభిప్రాయాలను విస్మరించారు. ఆ సమయంలో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. తమకు హుకూం జారీ చేయరాదన్నారు. మూడవ ప్రపంచ యుద్ధాన్ని కాంక్షిస్తున్నావని ట్రంప్ పేర్కొన్నారు. సైనికులు చనిపోతున్నారని, నీ దగ్గర శక్తిలేదని జెలెన్‌స్కీని నిలదీశారు. కాల్పుల విరమణ పాటిస్తే, రక్తపాతాన్ని ఆపవచ్చు అన్నారు.యుద్ధానికి ముగింపు పలకాలని పుతిన్ భావిస్తున్నారని ట్రంప్ పలుసార్లు ఆ సంభాషణల్లో తెలిపారు. అయితే మనం ఇద్దరం కలిస్తే, పుతిన్‌ను అడ్డుకోవచ్చు అని ఓ దశలో జెలెన్‌స్కీ పేర్కొన్నారు.


# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంటే ముందు జలెన్‌స్కీతో రిపోర్టర్ వాగ్వాదం..!

అమెరికా అధ్యక్ష భవనంలోని ఓవల్ ఆఫీస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ – ఉక్రెయిన్ అధ్యక్షుడు జలెన్‌స్కీ మధ్య వాగ్వాదం జరగడానికి ముందు అమెరికాకు చెందిన ఓ రిపోర్టర్ కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడితో వాగ్వాదానికి దిగాడు. ట్రంప్‌తో సమావేశంలో జలెన్ స్కీ అసహనానికి అది కూడా ఒక కారణమని చెప్పవచ్చు. వ్లాదిమిర్ జలెన్‌స్కీ వైట్‌హౌస్‌లో అడుగుపెట్టగానే అమెరికాకు చెందిన ఓ రిపోర్టర్ ఆయనను 'సూట్ ఎందుకు ధరించలేదు..? మీకు సూట్ లేదా..?' అని ప్రశ్నించాడు. దాంతో 'నీకేమైనా సమస్యా..?' అని జలెన్‌స్కీ ఆ రిపోర్టర్ తిరుగు ప్రశ్న వేశాడు. అందుకు 'ఓవల్ ఆఫీస్ డ్రెస్ కోడ్‌ను పాటించకపోతే అమెరికాలోని చాలా మంది పౌరులకు సమస్య' అని రిపోర్టర్ బదులిచ్చాడు. దాంతో రష్యా యుద్ధం ముగిసిన తర్వాతే తాను సూట్ ధరిస్తానని జలెన్‌స్కీ చెప్పాడు. 'రష్యాత యుద్ధం ముగిసిన తర్వాత నేను సూట్ ధరిస్తా. అది మీ సూట్ లాంటిది కావచ్చు. అంతకంటే మంచిది కావచ్చు. చెప్పలేం అంతకంటే చవకైనది కూడా కావచ్చు' జలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ట్రంప్ కలుగజేసుకుని జలెన్‌స్కీ డ్రెస్సింగ్ స్టైల్ నాకు ఇష్టమని వ్యాఖ్యానించారు. జలెన్‌స్కీ 2022లో రష్యాతో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఏ దేశాధినేతతో సమావేశమైనా అదే నలుపు దుస్తుల్లో వెళ్తున్నారు. ఆఖరికి ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించినప్పుడు ఆ దుస్తుల్లోనే ఉన్నారు. అయితే రిపోర్టర్‌తో వివాదం అనంతరం ట్రంప్‌తో జలెన్‌స్కీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో అమెరికా ఉపాధ్యక్షుడు, ఇరు దేశాల దౌత్యవేత్తలు, అమెరికా సహా అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు, రెండు దేశాలకు చెందిన ఉన్నతాధికారులు ఉన్నారు. సమావేశం మొదలవగానే ఇరు దేశాల అధినేతలిద్దరూ ఒకరినొకరు పలకరించుకున్నారు. ప్రశంసించుకున్నారు. ఆ తర్వాత కొన్ని క్షణాల్లోనే వారి మధ్య వివాదం మొదలైంది.



# అమెరికా అధికార భాషగా ఇంగ్లిష్


### ఉత్తర్వులు జారీచేయనున్న ట్రంప్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** ఇంగ్లిష్‌ను అమెరికా అధికార భాషగా గుర్తిస్తూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులు జారీచేయబోతున్నారు. ఇందుకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ఆయన మరికొద్ది గంటల్లో సంతకం చేయబోతున్నట్టు తెలిసింది. ఈ నిర్ణయంతో ఫెడరల్ నిధులు పొందేందుకు ఇంగ్లిష్ భాషలో పత్రాలు, సేవలు అందించటం కొనసాగించాలా? వద్దా? అన్నది ప్రభుత్వ ఏజెన్సీలు, ఇతర సంస్థలు తేల్చుకోవడానికి వీలు కలుగుతుంది. 'ఇంగ్లిష్‌ను జాతీయ భాషగా పేర్కొనటం దేశ ఐక్యతను ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వ కార్యకలాపాల్లో సామర్థ్యాన్ని పెంచుతుంది. పౌర సంబంధాలకు మార్గం సుగమం చేస్తుంది' అని వైట్‌హౌజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఇంగ్లిష్‌ను అమెరికా అధికార భాషగా గుర్తించాలన్న డిమాండ్ ఇప్పటిది కాదు. 30కుపైగా రాష్ట్రాలు ఇప్పటికే తమ అధికార భాషగా ఇంగ్లిష్‌ను గుర్తించాయి.

# నాలుగో బిడ్డకు జన్మనిచ్చిన శివన్ జిలిస్..

### 14కు చేరిన ఎలన్ మస్క్ పిల్లల సంఖ్య



న్యూయార్క్: బిలియనీర్ ఎలన్ మస్క్(Elon Musk) భాగస్వామి శివన్ జిలిస్‌కు నాలుగవ సంతానం కలిగింది. దీంతో మస్క్ పిల్లల సంఖ్య 14కు చేరింది. నాలుగవ సంతానం కలిగిన జిలిస్ తన ఎక్స్ అకౌంట్ ద్వారా వెల్లడించింది. ఆ ట్వీట్‌కు లవ్ సింబల్‌ను షేర్ చేశాడు మస్క్. స్పేస్‌ఎక్స్ సీఈవో మస్క్, న్యూరాలింక్ ఉద్యోగి శివన్ జంటకు నలుగురు పిల్లలు ఉన్నారు. ఇద్దరు కవలలు కాగా, ఓ కూతురు ఉన్నది. తాజాగా షెల్డన్ లైకర్గస్ పుట్టినట్లు శివన్ తన పోస్టులో చెప్పింది. కొన్ని రోజుల క్రితం ఆష్లే సెయింట్ క్లెయిర్ అనే మహిళ కూడా మస్క్ వల్ల కుమారుడికి జన్మనిచ్చినట్లు చెప్పింది. ఎంఏజీఏ ఇన్‌ఫ్లూయన్సర్ అయిన ఆ 26 ఏళ్ల మహిళ.. మస్క్‌కు 13వ సంతానం కలిగినట్లు ఇటీవల పేర్కొన్నది. ఆ కుమారుడిని ఆర్ఎస్సీ అని కోర్టు పత్రాల్లో తెలిపారు. మస్క్ పాత్రను కన్ఫర్మ్ చేసేందుకు పెటర్నిటీ టెస్టు చేయాలని ఆమె కోరింది. ఆష్లే క్లెయిర్ ఆరోపణలకు సమాధానం ఇవ్వాలని న్యూయార్క్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. మస్క్ ఫ్యామిలీలో ఇప్పుడు పిల్లల సంఖ్య 14కు చేరింది. శివన్ జిలిస్‌తో నలుగురు, మొదటి భార్య జస్టిన్ విల్సన్‌తో అయిదుగురు పుట్టారు. మ్యూజిక్ స్టార్ గ్రైమ్స్‌తో ముగ్గురు పిల్లల్ని కన్నాడు. తన వీర్యకణాలను స్నేహితులు, ఆశ్రితులకు మస్క్ దానం చేసిన విషయం తెలిసిందే.




# నాని ది ప్యారడైజ్ గ్లింప్స్ వచ్చేది అప్పుడే.!

స్టార్ కథానాయకుడు నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్'. తనకి దసరా లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో ఈ సినిమా చేయబోతుండగా.. భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. తాజాగా ఈ మూవీ నుంచి గ్లింప్స్ అప్‌డేట్ ఇచ్చాడు దర్శకుడు శ్రీకాంత్. ఈ మూవీ నుంచి రా స్టేట్‌మెంట్ మార్చి 03న రాబోతుందంటూ ఈగల్ ఫొటోను పంచుకున్నాడు. ఈ మూవీ 1960 బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ మూవీని ఎనిమిది భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మూవీ గ్లింప్స్‌ని కూడా తెలుగుతో పాటు హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, కన్నడ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల చేయబోతున్నట్లు సమాచారం.

# నా ఎక్స్ అకౌంట్ హ్యాక్ అయ్యింది సింగర్ శ్రేయా ఘోషల్



ఇండియన్ స్టార్ ప్లే బ్యాక్ సింగర్ శ్రేయా ఘోషల్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా హ్యాక్ అయినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. నా ప్రియమైనా స్నేహితులకు & అభిమానులకు ఒక విజ్ఞప్తి. నా ట్విట్టర్ / ఎక్స్ ఖాతా ఫిబ్రవరి 13 నుంచి హ్యాక్ అయింది. ఈ విషయంలో ఎక్స్ టీమ్‌ను సంప్రదించేందుకు నా వంతు ప్రయత్నం చేశాను. కానీ కొన్ని కొన్ని ఆటో జనరేటెడ్ స్పందనల తప్ప మరేమీ రాలేదు. ఇప్పటికీ ఖాతా నా ఆధీనంలోకి రాలేదు. దయచేసి నా ఖాతా నుంచి వచ్చే ఏ లింక్‌పై క్లిక్ చేయవద్దు అలాగే ఏ పోస్ట్‌ని నమ్మవద్దు. నా ఖాతా మళ్లీ తిరిగి వస్తే.. నేనే వ్యక్తిగతంగా వీడియో ద్వారా మీకు అప్‌డేట్ చేస్తానంటూ శ్రేయా ఘోషల్ చెప్పుకొచ్చింది.

# దిల్‌రాజుతో నాలుగోసారి..

## గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అల్లు అర్జున్



'పుష్ప2' వైల్డ్‌ఫైర్‌లా దేశాన్ని మొత్తం చుట్టేసింది. అంతేస్థాయిలో అల్లు అర్జున్ క్రేజ్ కూడా అమాంతం పెరిగిపోయింది. దాంతో ఆయన తదుపరి చిత్రాల విశేషాల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అట్లీ, త్రివిక్రమ్ దర్శకత్వం వహించే చిత్రాలకు ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు అల్లు అర్జున్. వీటిలో ఏది తొలుత సెట్స్‌మీదకు వెళ్తుందనే విషయంలో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ రెండు చిత్రాలతో పాటు దిల్‌రాజు బ్యానర్‌లో అల్లు అర్జున్ ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఫిల్మ్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్‌తో ఆర్య, పరుగు, డీజే దువ్వాడ జగన్నాథమ్ వంటి హిట్ చిత్రాల్ని తీశారు దిల్‌రాజు. కొన్నేళ్ల క్రితం 'ఐకాన్' పేరుతో అల్లు అర్జున్‌తో ఓ సినిమా చేస్తానని ప్రకటించారాయన. శ్రీరామ్ వేణుని డైరెక్టర్‌గా అనుకున్నారు. ఎందుకోగాని ఆ సినిమా పట్టాలెక్కలేదు. సుదీర్ఘ విరామం తర్వాత ఇప్పుడు మళ్లీ దిల్‌రాజుకి బన్నీ ఆఫర్ ఇచ్చారని, మంచి కథతో పాటు దర్శకుడు కుదిరితే తాను సినిమా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని దిల్‌రాజుతో బన్నీ చెప్పినట్లు టాక్ వినిపిస్తున్నది. అయితే ఈ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.




# గూజ్‌బంప్స్ తెప్పిస్తున్న ప్రభాస్ లుక్..

## కన్నప్ప నుంచి కొత్త టీజర్ రిలీజ్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది. నాస్తికుడిగా ఉన్న కన్నప్ప శివ భక్తుడిగా ఎలా మారాడు అనే కథతో ఈ సినిమా రాబోతున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఇక టీజర్ చివరిలో రుద్రుడిగా ప్రభాస్ లుక్స్ గూజ్ బంప్స్ తెప్పించాయి. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.

క్రీడా వార్తలు | SPORTS NEWS




# హర్ష్ దూబే కొత్త చరిత్ర

## ఒక సీజన్‌లో అత్యధిక వికెట్లతో రికార్డు

### కేరళతో విదర్భ రంజీ ఫైనల్ పోరు

**నాగపూర్:** సుదీర్ఘ రంజీ ట్రోఫీ చరిత్రలో కొత్త రికార్డు నమోదైంది. ఈ సీజన్ ఆసాంతం తన అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడుతున్న విదర్భ లెఫ్టార్మ్ స్పిన్నర్ హర్ష్‌దూబే కొత్త చరిత్ర లిఖించాడు. ఒక సీజన్‌లో అత్యధిక వికెట్లు(69) తీసిన బౌలర్‌గా దూబే అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలో 201819 సీజలో బీహార్‌కు చెందిన అషుతోశ్ అమన్(68) నెలకొల్పిన రికార్డును దూబే తాజాగా బద్దలు కొట్టాడు. తన లెఫ్టార్మ్ స్పిన్ మాయాజాలంతో దూబే వికెట్ల పండుగ చేసుకున్నాడు. పిచ్ ఏదైనా తన స్పిన్ తంత్రంతో బ్యాటర్ల దూకుడుకు కళ్లెం వేస్తూ టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఇదిలా ఉంటే ఓవర్‌నైట్ స్కోరు 131/3 తొలి ఇన్నింగ్స్‌కు దిగిన కేరళ 342 పరుగులకు ఆలౌటైంది. ఓవర్ నైట్ బ్యాటర్లు కెప్టెన్ సచిన్ బేబి(98), ఆదిత్య సర్వతె(79) అర్ధ సెంచరీలతో కదంతొక్కారు. విదర్భ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ వీరిద్దరు నాలుగో వికెట్‌కు 63 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఓవైపు వికెట్లు పడుతున్నా..సచిన్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. నిదీశ్(1)ను ఔట్ చేయడం ద్వారా దూబే(3/88) నయా రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. మరో రెండు రోజులు మిగిలున్న మ్యాచ్‌లో విదర్భ 37 పరుగుల స్వల్ప ఆధిక్యంలో కొనసాగుతున్నది.

# ఇంగ్లండ్‌కు ఘోర అవమానం




చాంపియన్స్ ట్రోఫీ2025లో ఇంగ్లండ్‌కు ఘోర పరాభవం ఎదురైంది. ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే ఈ ఐసీసీ వన్డే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. సౌతాఫ్రికాతో శనివారం నాటి మ్యాచ్‌తో పరాజయాల పరంపరను పరిపూర్ణం చేసుకుని ఇంటిబాట పట్టింది. ఈ మెగా టోర్నీలో గ్రూప్ 'బి' నుంచి ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్‌లతో కలిసి ఇంగ్లండ్ బరిలోకి దిగింది. తమ తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఎదుర్కొన్న బట్లర్ బృందం.. ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది. అనంతరం అఫ్గనిస్తాన్‌తో తలపడ్డ ఇంగ్లండ్.. ఆఖరి వరకు పోరాడి అనూహ్య రీతిలో ఎనిమిది పరుగుల స్వల్ప తేడాతో పరాజయాన్ని చవిచూసింది.

**ఇప్పటి వరకు ఇదే అత్యల్ప స్కోరు**

ఈ క్రమంలో సెమీస్ రేసు నుంచి వైదొలిగిన ఇంగ్లిష్ జట్టు.. ఆఖరిగా సౌతాఫ్రికాతో మ్యాచ్‌లోనైనా గెలవాలని భావించింది. కానీ ప్రొటీస్ జట్టు బట్లర్ బృందానికి ఆ అవకాశం ఇవ్వలేదు. కరాచీ వేదికగా శనివారం నాటి మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. అయితే, సౌతాఫ్రికా బౌలర్ల ధాటికి 179 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లలో ఫిల్ సాల్ట్(8), వన్‌డౌన్ బ్యాటర్ జామీ స్మిత్(0)లతో సహా హ్యారీ బ్రూక్(19), లియామ్ లివింగ్‌స్టోన్(9) పూర్తిగా విఫలమయ్యారు. మిగతా వాళ్లలో జో రూట్ 37 పరుగులతో టాప్ రన్ స్కోరర్‌గా నిలవగా.. జోస్ బట్లర్, జో జోఫ్రా ఆర్చర్(25) ఫర్వాలేదనిపించారు. ఈ క్రమంలో 179 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్ కాగా.. చాంపియన్స్ ట్రోఫీ2025లో ఇప్పటి వరకు ఇదే అత్యల్ప స్కోరుగా నమోదైంది. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 29.1 ఓవర్లలోనే పనిపూర్తి చేసింది. ఓపెనర్లలో రియాన్ రికెల్టన్(27) ఫర్వాలేదనిపించగా.. తన ప్రొఫెషనల్ కెరీర్‌లో తొలిసారిగా ఓపెనర్‌గా వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్ డకౌట్ అయ్యాడు. అయితే, వన్‌డౌన్ బ్యాటర్ రాసీ వాన్ డెర్ డసెన్, హెన్రిచ్ క్లాసెన్ అర్ధ శతకాలతో చెలరేగారు.

**బాధతో బట్లర్ బైబై**

డసెన్ 87 బంతుల్లో 72 పరుగులతో అజేయంగా నిలవగా.. క్లాసెన్ 56 బంతుల్లో 64 రన్స్ సాధించాడు. ఈ క్రమంలో మూడు వికెట్లు కోల్పోయి సౌతాఫ్రికా టార్గెట్‌ను ఛేదించింది. సెమీస్ చేరడంతో పాటు గ్రూప్‌బి టాపర్‌గా నిలిచింది. ఇక ఇదే గ్రూపు నుంచి ఆస్ట్రేలియా ఇప్పటికే సెమీస్ చేరగా.. గ్రూప్ఎ నుంచి భారత్, న్యూజిలాండ్ తమ బెర్తులు ఖరారు చేసుకున్నాయి. ఇదిలా ఉంటే.. పరిమిత ఓవర్ల క్రికెట్లో ఇంగ్లండ్ వరుస పరాభవాల నేపథ్యంలో బట్లర్ కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పాడు. అఫ్గనిస్తాన్‌తో మ్యాచ్ తర్వాత తన నిర్ణయాన్ని వెల్లడించిన బట్లర్.. సౌతాఫ్రికా చేతిలో ఓటమి వల్ల చేదు అనుభవంతో తన కెప్టెన్సీ కెరీర్‌ను ముగించాడు.

**సౌతాఫ్రికా వర్సెస్ ఇంగ్లండ్**

**వేదిక:** నేషనల్ స్టేడియం, కరాచి

**టాస్:** ఇంగ్లండ్..బ్యాటింగ్

**ఇంగ్లండ్ స్కోరు:** 179 (38.2)

**సౌతాఫ్రికా స్కోరు:** 181/3 (29.1)

**ఫలితం:** ఏడు వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై సౌతాఫ్రికా విజయం

**ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్:** మార్కో యాన్సెన్(3/39)


# షమీకి రెస్ట్.. హర్షదీప్‌కు ఛాన్స్ !

దుబాయ్: భారత ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీకి రెస్ట్ ఇవ్వనున్నారు. చాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో.. షమీ లేకుండానే టీమిండియా బరిలోకి దిగనున్నది. పాకిస్థాన్‌తో మ్యాచ్ సమయంలో షమీ పిక్క కండరాలు పట్టేసిన విషయం తెలిసిందే. దీంతో అతనికి రెస్ట్ ఇవ్వాలని టీం మేనేజ్మెంట్ ఆలోచిస్తున్నది. అయితే ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో.. షమీ స్థానంలో హర్షదీప్‌కు ఛాన్స్ ఇవ్వాలని భావిస్తున్నారు. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కల్ సమక్షంలో హర్షదీప్ శుక్రవారం ప్రాక్టీస్ చేశాడు. ప్రాక్టీస్ సెషన్‌లో హర్షదీప్ 13 ఓవర్లు బౌల్ చేశాడు. షమీ మాత్రం 7 ఓవర్లు బౌల్ చేసినట్లు తెలుస్తోంది. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం మూడు ఓవర్లు వేయగానే.. షమీ తన కుడి కాలి కోసం ఫిజియో చికిత్స తీసుకున్నాడు. అయితే కీలకమైన సెమీస్ మ్యాచ్ ముందు.. షమీకి రెస్ట్ ఇవ్వాలని టీం మేనేజ్మెంట్ భావిస్తున్నది. బౌలింగ్ లైనప్‌లో స్వల్పంగా తేడా ఉంటుందని అసిస్టెంట్ కోచ్ రియాన్ డోస్చే తెలిపారు.




# చాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇంగ్లండ్ ఔట్.. కెప్టెన్సీకి బట్లర్ గుడ్‌బై

**కరాచీ:** ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్సీకి జోస్ బట్లర్ గుడ్‌బై చెప్పాడు. ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో శనివారం దక్షిణాఫ్రికాతో మ్యాచ్ తన కెప్టెన్సీలో చివరి మ్యాచ్ అంటూ ప్రకటించాడు. మెగాటోర్నీలో టైటిల్ ఫెవరేట్లలో ఒకటిగా బరిలోకి దిగిన ఇంగ్లండ్ వరుస ఓటములతో లీగ్ దశలోనే వెనుదిరిగింది. ఈ నేపథ్యంలో జట్టు ఓటమికి బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు బట్లర్ ప్రకటించాడు. శుక్రవారం జరిగిన మీడియా భేటీలో బట్లర్ మాట్లాడుతూ 'ఇంగ్లండ్ కెప్టెన్సీ నుంచి నేను వైదొలుగుతున్నాను. జట్టుతో పాటు నాకు ఇది సరైన సమయమని భావిస్తున్నాను. చాలా క్లియర్‌గా ఉంది. టోర్నీ అనేది ముఖ్యం. వరుసగా రెండు ఓటములతో టోర్నీ నుంచి వైదొలిగాం. గత కొన్ని సిరీస్‌ల నుంచి జట్టు ప్రదర్శన సరిగ్గాలేదు. నా కెప్టెన్సీకి ఇక్కడితో ముగింపు పడింది. ఇది ఒక రకంగా అవమానకరం' అని అన్నాడు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com